www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 25 ఆగస్టు 2024

5

పశ్చిమ గోదావరి



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ఉపాధ్యాయుల పన్ను సర్దుబాటు సమస్యలు పరిష్కరించాలని ఫ్యాప్టో జిల్లా సహాధ్యక్షులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు అన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటుపై ఫ్యాప్టో అభ్యంతరాలు స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయరామరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులను పని సర్దుబాటు సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. డిఇఒ నాగమణితో ఫ్యాప్టో మాట్లాడి సమస్యను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆమె ఈనెల 28న ఫ్యాప్టో నాయకులు అందరితో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు విజయరామరాజు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పిఎస్.విజయరామరాజు, జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, ఎపిటిఎఫ్ జి.ప్రకాష్ ఉన్నారు.

బదిలీల్లో మామూళ్లు..!



31తో ముగియనున్న బదిలీల పర్వం

ముగిసిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ

ఎంఎల్‌ఎలు సిఫార్సు లేఖలిచ్చినా తప్పని మామూళ్లు

పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లో రూ.20 వేల వరకూ వసూలు

మిగిలిన శాఖల్లోనూ సొమ్ము వసూళ్లపై ఆరోపణలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

బదిలీల ప్రక్రియలో మామూళ్ల పర్వం సాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లో జరుగుతున్న మామూళ్ల వసూళ్లపై ఉద్యోగుల్లో తీవ్ర చర్చ సాగుతోంది. ఎంఎల్‌ఎ సిఫార్సు లేఖలు ఉన్నప్పటికీ బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగుల నుంచి రూ.20 వేల వరకూ వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీలతోపాటు ఇతర శాఖల్లోనూ మామూళ్ల వసూళ్లు సాధారణమే అన్నట్లు ఉద్యోగుల్లో చర్చ సాగుతోంది. ఈ నెల 19 నుంచి 31 వరకూ బదిలీల ప్రక్రియకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 15 శాఖలకు సంబంధించి ఈ బదిలీల ప్రక్రియ సాగుతోంది. రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, పురపాలక, గ్రామ, వార్డు సచివాలయాలు, పౌరసరఫరాలు, దేవాదాయ, రవాణా వంటి శాఖల్లో బదిలీల ప్రక్రియ సాగుతోంది. 2024 జులై 31 నాటికి ఒకేచోట ఐదేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాల్సి ఉంది. ఐదేళ్లు పూర్తికాని ఉద్యోగులను పరిపాలన, వ్యక్తిగత కారణాలతో బదిలీ చేయవచ్చు. పంచాయతీశాఖకు సంబంధించి ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా బదిలీల ప్రక్రియ సాగుతోంది. ఉమ్మడి జిల్లాలోని 48 మండలాల్లో 880 గ్రామ పంచాయతీల వరకూ ఉన్నాయి. పంచాయతీ కార్యదర్శుల బదిలీలు పెద్దఎత్తున సాగుతున్నాయి. ఇప్పటికే చాలామంది కార్యదర్శులు తాము కోరుకున్న స్థానానికి వెళ్లేందుకు ఎంఎల్‌ఎలను కలిసి వినతులిచ్చిన పరిస్థితి ఉంది. వినతులిచ్చిన కార్యదర్శులను ఏ గ్రామానికి తీసుకోవాలో ఎంఎల్‌ఎలు సైతం నిర్ణయించారు. శనివారంతో బదిలీల దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. ఈ నెల 31న బదిలీల జాబితా వెలువడనుంది. పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లో మామూళ్ల పర్వం పెద్దఎత్తున సాగుతున్న తీరు చర్చనీయాంశమైంది. ఒక్కో పంచాయతీ కార్యదర్శి నుంచి రూ.20 వేలు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి అయితే రూ.30 వేలు వసూలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అధికారి ఇంటికి పిలిపించుకుని మరీ వసూలు చేస్తున్నట్లు ఉద్యోగుల్లో చర్చ నడుస్తోంది. ఇతర శాఖల్లో బదిలీల్లోనూ అదేవిధంగా మామూళ్ల పర్వం సాగుతున్నట్లు చెబుతున్నారు. బదిలీల ప్రక్రియలో ఇదంతా సర్వసాధారణం అన్నట్లు ఉద్యోగుల మధ్య చర్చ సాగుతున్న తీరు విస్మయం కల్గిస్తోంది. బదిలీల ప్రక్రియలో సాగుతున్న మామూళ్ల పర్వానికి ఉన్నతాధికారులు అడ్డుకట్ట వేయాలని అంతా కోరుతున్నారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో అయోమయం

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సైతం ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ప్రభుత్వం విధించిన నిబంధనలతో అంతటా అయోమయం నెలకొంది. ఒకేచోట ఐదేళ్లు పని చేసిన ఉద్యోగులకు బదిలీ అవకాశం ఇస్తూ ప్రభుత్వం నిబంధనలు విధించింది. 2019 అక్టోబర్ రెండో తేదీ నుంచి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ అమల్లోకి వచ్చింది. ఆ తర్వాత విడతల వారీగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగ నియామకాలు జరిగాయి. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు బాధ్యతలు చేపట్టి ఇప్పటికి ఐదేళ్లు పూర్తి కాలేదు. ప్రభుత్వం జులై 31 నాటికి ఒకేచోట ఐదేళ్లు పూర్తయిన ఉద్యోగులకు అవకాశం కల్పించింది. దీంతో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వ్యక్తిగత కారణాలతో బదిలీలకు అవకాశం ఇచ్చినా ఉద్యోగులు ఆశిస్తున్న స్థానాలు ఖాళీ లేకుండా పోయాయి. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులందరికీ బదిలీల అవకాశం ఇచ్చి ఉంటే ఖాళీలు ఏర్పడి అవకాశాలు దక్కేవి. ప్రభుత్వం విధించిన నిబంధనలతో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు అవకాశం లేకుండాపోయింది. నిబంధనలు సడలించి బదిలీలకు అవకాశం ఇవ్వాలని సచివాలయ ఉద్యోగులు కోరుతున్నారు.

నేడు వలవల శ్రీరామమూర్తి సంస్మరణ సభ



ప్రజాశక్తి - పాలకొల్లు

సిపిఎం సీనియర్ నేత వలవల శ్రీరామమూర్తి సంస్మరణ సభ పాలకొల్లులోని అంబేద్కర్ భవనంలో ఈ నెల 25వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు నిర్వహిస్తున్నారు. ఈ సంస్మరణ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అధ్యక్షత వహిస్తారని, ముఖ్యఅతిథులుగా మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య, మాజీ ఎంఎల్‌సిలు అంగర రామ్మోహన్, మేకా శేషుబాబు తదితరులు పాల్గొంటారనిసిపిఎం మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్ తెలిపారు.



కుల ధ్రువీకరణ పత్రాలపై ఆరా తీస్తున్న జాయింట్ కలెక్టర్

సకాలంలో కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి

ప్రజాశక్తి - అత్తిలి

కుల ధ్రువీకరణ పత్రాల జారీలో క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా కులధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుదారులకు సకాలంలో అందజేయాలన్నారు. రెవెన్యూ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి విచారణ చేసి సమోతోగా కులధ్రువీకరణ పత్రం జారీకి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మంచిలి గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడుతూ కుల ధ్రువీకరణ పత్రం అవసరానికి సంబంధిత అధికారుల సమక్షంలో దరఖాస్తులను స్వీకరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్, రికార్డులను పరిశీలించారు. వాతావరణ మార్పులతో ప్రజలు జ్వరాల బారిన పడే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఫీవర్ సర్వేపై ఆయన ఆరా తీశారు. చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రోగికి సకాలంలో వైద్యం అందించేందుకు అవసరమైన మందులు నిల్వ ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.వంశీసుబ్రహ్మణ్యేశ్వర్, మండలస్థాయి అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆచంట: జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి కుల ధ్రువీకరణ పత్రాల జారీ రికార్డులు సుమోటోగా పరిశీలనపై స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆచంటలో ఇప్పటికే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన కుటుంబాలు ఇళ్లకు స్వయంగా వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఎటువంటి తప్పులు లేకుండా సంబంధిత కులాలు కచ్చితంగా నమోదైనవో, లేదో సరి చూసుకోవాలని విఆర్‌ఒలకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ డి.సుగుణ సంధ్య, ఆర్‌ఐ సిహెచ్.జయలలిత, విఆర్‌ఒ ఎస్.సీతారాం పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలి

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా




భీమవరంలో ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు నేతలు, కార్మికులు

ప్రజాశక్తి - భీమవరం

అచ్యుతాపురం ఫార్మసీ కంపెనీలో ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై విచారణ జరిపి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యాన స్థానిక తాలూకాఫీస్ సెంటర్‌లో శనివారం ధర్నా నిర్వహించారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు మాట్లాడుతూ అచ్యుతాపురం ఫార్మసీ కంపెనీలో జరిగిన ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యం, ప్రభుత్వ అసమర్థత కారణమని విమర్శించారు. ఈ ప్రమాదంలో 18 మంది మరణించడం, 45 మంది తీవ్ర గాయాలపాలవ్వడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సులభతర వ్యాపారం పేరుతో పరిశ్రమల్లో తనిఖీలు మానివేశారని, దాని ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా వరుస ప్రమాదాల్లో కార్మికులు ప్రాణాలు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమల్లో ఉద్యోగ భద్రత, ప్రాణరక్షణ లేదని విమర్శించారు. పరిశ్రమల్లో రోజుకు 14 నుండి 18 గంటలు పని చేయించుకుంటున్నారని, చట్టాలు అమలు కావడం లేదని విమర్శించారు. అచ్యుతాపురం ఫార్మా ప్రమాదంపై విచారణ జరిపి పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మంచి వైద్యంతోపాటు నష్టపరిహారం ఇవ్వాలని, చనిపోయిన కార్మిక కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ ధర్నాలో సిఐటియు నాయకులు ఎం.ఆంజనేయులు, కె.వెంకటేశ్వరరావు, కె.కృష్ణ, బాబూరావు, రంగారావు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల పట్ల వివక్ష తగదు



ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి - ఉండి

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పట్ల వివక్ష తగదని ఉండి మండల సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక ఎంఇఒ బి.వినాయకుడుకి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మరుగుదొడ్ల ఫొటోలు తీయడానికి అవమానకరంగా భావించి తమ నిరసనను గతంలో తెలియజేయగా ఇప్పుడు టిడిపి ప్రభుత్వం వారికి కేవలం మరుగుదొడ్ల పర్యవేక్షణ బాధ్యత అప్పగించి వారానికి రెండు రోజులు వాటి ఫొటోలను తీసే బాధ్యత వార్డు, గ్రామ సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ ఉద్యోగులకు అప్పగించడం దారుణమన్నారు. తమలో చాలామంది ఉన్నత విద్యను అభ్యసించిన వారేనని తెలిపారు. తమచే మరుగుదొడ్ల ఫొటోలు తీయించి హీనంగా చూడటం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

14న జాతీయ లోక్‌అదాలత్

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

వచ్చే సెప్టెంబర్ 14న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నామని, దీనిపై వివిధ శాఖల అధికారులతో శనివారం కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ తెలిపారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అదనపు జిల్లా జడ్జిలు, సీనియర్ జడ్జిలు, ఏలూరు ఎస్‌పి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, ప్రభుత్వ న్యాయవాదులు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, జిల్లా కారాగార సూపరింటెండెంట్, ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులతో ఈ సమావేశం నిర్వహించినట్లు వివరించారు. ఏలూరు డివిజన్‌కు సంబంధించిన కేసులను త్వరితగతిన విచారించడానికి, మెరుగైన సేవలను త్వరితగతిన అందించడానికి ఉన్నటువంటి వనరులను ఏ విధంగా ఉపయోగించుకోవాలనే అంశంపై, న్యాయ, పోలీస్ వ్యవస్థ, ప్రాసిక్యూషన్ డిపార్టుమెంట్, న్యాయవాదులతో చర్చించడానికి సమావేశం నిర్వహించామని తెలిపారు. పెండింగులో ఉన్న కేసుల్లో సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు అమలు చేయడం ద్వారా కేసులను త్వరగా పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. సాక్షులుగా ఉన్న ప్రభుత్వ అధికారులు, వారు పని చేసే స్థానాలను గుర్తించి సమన్లు అమలు చేయాలని సూచించారు. ఖైదీలను ఆన్‌లైన్‌లో ప్రవేశపెట్టడం, సమన్లను ఎన్-స్టెప్ ద్వారా అమలు చేయడం వల్ల త్వరితగతిన కేసులను పరిష్కరించవచ్చని సూచించారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీపూర్వకమైన అన్ని క్రిమినల్, సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు, వాహన ప్రమాద బీమా, చెక్‌బౌన్స్ కేసులు, బ్యాంకు లావాదేవీలు, టెలిఫోన్ బకాయిల కేసులను రాజీ చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ కేసుల విచారణకు సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలులో పోలీస్ వ్యవస్థ సహకరిస్తుందన్నారు. హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ బివి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేసుల త్వరితగతిన విచారణకు న్యాయవాదులు సహకరిస్తారని, అన్ని వ్యవస్థలతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించడం ఒక శుభ సూచకమని అన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందించాలి : కలెక్టర్

భీమవరం: జిల్లా ప్రజలకు ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రజల ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీటి సరఫరాపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో నవజాత శిశు మరణాలు గత నాలుగు నెలల్లో 26 మంది చనిపోవడం చాలా బాధాకరం అన్నారు. శిశువులు పుట్టిన దగ్గర నుంచి వైద్యులు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలన్నారు. నవజాత శిశు మరణాలు గణనీయంగా తగ్గాలని సూచించారు. ప్రస్తుతానికి జిల్లాలో సాధారణ జ్వరాలు మాత్రమే ఎక్కువగా ఉన్నాయని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు, ఇఒపిఆర్‌డిలు, సంబంధిత అధికారులు నిరంతరాయంగా కృషి చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి.మహేశ్వరరావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారి నాగేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి విక్టర్ పాల్గొన్నారు.

పలుచోట్ల వర్షం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులో శనివారం తెల్లవారుజాము నుంచి తేలికపాటి వర్షం పడింది. దీంతో ప్రజలు వర్షానికి తీవ్ర ఇక్కట్లు పడ్డారు. శుక్రవారం పట్టణంలో అత్యధికంగా 115 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఇప్పటికే రోడ్లు, డ్రెయిన్‌లు కలిసి ప్రజలకు ఇబ్బందిగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో తిరిగి వర్షం పడడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. రెండు రోజులుగా పనులు లేక తాపీ, ఇతర రోజు వారి కూలీలు నిరాశ చెందుతున్నారు. శనివారం వారపు సంతపై వర్షం ప్రభావం చూపింది. అయితే మధ్యాహ్నం నుంచి వాతావరణం పొడిగా మారడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

నరసాపురం: జిల్లాలో అత్యధికంగా నరసాపురంలో 62.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. నరసాపురం నియోజకవర్గంలో రెండు రోజుల నుంచి భారీగా వర్షాలు కురుస్తున్నాయి. కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ జలమయమవుతున్నాయి. నరసాపురం పట్టణంలోని మెయిన్ రోడ్‌లో చేపడుతున్న డ్రెయినేజీ పనులు ముందుకు సాగడం లేదు. దీంతో అన్నపూర్ణ థియేటర్ వద్ద మోకాళ్లతో రోడ్లపై నీళ్లు నిలుస్తుంది. అకాల వర్షాల వల్ల ముంపు నీరు ముందుకు కదలకపోవడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

మరోసారి ఆందోళన బాటలో విఆర్‌ఒలు

పెనుమంట్ర : సుమోటో క్యాస్ట్ సర్టిఫికేట్ల విషయంలో ఎన్నోసార్లు ఉన్నత అధికారుల దృష్టికి, రెవెన్యూ మంత్రుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోవడం వల్ల విఆర్‌ఒలు మరోమారు ఆందోళన బాట పట్టక తప్పడం లేదని శనివారం రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు భూపతిరాజు రవీంద్ర రాజు, ఎం.అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో గత ప్రభుత్వంలో మార్చి నెలలో అసంబద్ధత డేటాతో విఆర్‌ఒల లాగిన్‌లో లక్షలాది సర్టిఫికెట్లు పంపించడం జరిగిందని, సాధారణ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ ఉన్నందున, వాటి గురించి అధికారులు ఒత్తిడి చేయలేదని అన్నారు. తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అక్కడున్న అదే అధికారులు మరలా విఆర్‌ఒలను సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్ల విషయంలో వెంటనే చేయాలని ఉన్నత అధికారుల నుంచి క్రిందిస్థాయి అధికారులు తీవ్ర ఒత్తిడి చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొద్దిగా వివరాలు సేకరించడం జరుగుతుందని, అదే అర్బన్ ప్రాంతంలో వివరాలు సేకరించడం చాలా కష్టం అని ఈ విషయాలపై ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లగా రోజుకు 5,6 సర్టిఫికెట్లు మాత్రమే చేయండని చెప్పడం జరిగిందన్నారు. అధికారులు కిందస్థాయి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తే మరలా రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎంఎల్‌ఎ బొలిశెట్టి హామీ



ఎంఎల్‌ఎకు వినతిని అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

తాడేపల్లిగూడెం: పంచాయతీ కార్మికుల జీతాల బకాయిలు, సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని తాడేపల్లిగూడెం ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. జీతాలు, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎఐటియుసి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శనివారం తన ఇంటికి పెద్దసంఖ్యలో తరలివచ్చిన పంచాయతీ కార్మికులనుద్దేశించి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడతూ గడచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. నిధులు లేక పంచాయతీలన్నీ స్తంభించిపోయాయని, అభివృద్ధి కార్యక్రమాల సంగతి ఎలా వున్నా, సిబ్బందికి, కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని బొలిశెట్టి అన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను చక్కదిద్దడానికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ శ్రీకారం చుట్టారని, త్వరలో గ్రామ పంచాయతీలు గాడినపడతాయని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య పనుల ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ముందుగా బకాయి పడిన జీతాలను చెల్లించేటట్లు అధికారులతో మాట్లాడతానని, మిగిలిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఎంఎల్‌ఎ హామీ ఇచ్చారు. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనాలు లేవని, నెలలు తరబడి బకాయిలు పెడుతున్నారని, కార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వడం లేదని, పిఎఫ్‌ఎస్‌ఐ అమలు జరగడం లేదని, కనీసం ఐడి కార్డులు కూడా ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు, కార్యదర్శి మందలపర్తి హరీష్, సంయుక్త కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు తాడేపల్లి సుబ్బరాజు, కార్యదర్శి తలకాయల సతీష్ కుమార్ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని ఎంఎల్‌ఎకు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జికు అందజేశారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

ఉండి: ఉపాధి హామీ చట్టాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన చేసుకోవాలని డ్వామా పీడీ ప్రభాకర్ రావు అన్నారు. శనివారం ఉండి మండలాభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపిడిఒ ఎస్.రవీంద్ర అధ్యక్షతన ఉపాధి హామీ పనులపై మండలస్థాయిలో సామాజిక తనిఖీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభాకర్ రావు మాట్లాడుతూ 2023-2024 సంవత్సరానికి గాను రూ.6,10,06,327 వ్యయంతో 1,260 పనులను మండలంలో ఉపాధి హామీ ద్వారా చేయడం జరిగిందని అన్నారు. మండలంలోని 19 గ్రామాలలో జిల్లా రిసోర్స్ పర్సన్‌లు సోషల్ ఆడిట్ నిర్వహించి గ్రామసభలు పెట్టడం జరిగిందని, ఆయా గ్రామసభలలో ఈ పనులకు సంబంధించి చిన్నచిన్న పొరపాట్లను చూపించడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి రూ.2 వేలు రికవరీ చేయడం జరిగిందని, ఎటువంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్త వహించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ జాబ్‌కార్డ్ ఇచ్చేలా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి ఒక్కరికి 100 పనిదినాలు ఇప్పించేలా ఫీల్డ్ అసిస్టెంట్లు చొరవ చూపించి వారికి ఉపాధి కల్పించాలని అన్నారు. డివిఒ విజయలక్ష్మి, అంబుడ్స్‌మెన్ ఆదినారాయణ, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

హత్యాచారాన్ని ఖండిస్తూ విద్యార్థుల నిరసన



తాడేపల్లిగూడెం : నిరసన ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

కలకత్తా జూనియర్ డాక్టర్‌పై హత్యాచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు శనివారం ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో వానను సైతం లెక్కచేయకుండా నిరసన తెలిపారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హత్యాచారాలను ప్రదర్శనగా చూపిస్తూ తమ నిరసనను తెలియజేశారు. జూనియర్ డాక్టర్ కుటుంబానికి న్యాయం చేసేలా ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. అభయ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామని విద్యార్థులు తెలిపారు. బస్టాండ్ నుంచి యూనివర్సిటీ వరకు వి వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేసుకుంటూ యూనివర్సిటీకి ర్యాలీగా వెళ్లారు.

నరసాపురం : హత్యాచార నిందితులను వెంటనే శిక్షించాలి, దేశంలో మహిళల భద్రతా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ అన్నారు. శనివారం కలకత్తాలో జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ ఎస్‌ఎఫ్‌ఐ నరసాపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. వైఎన్ కళాశాల నుంచి అంబేద్కర్ బొమ్మ సెంటర్లో ర్యాలీ చేశారు. అంబేద్కర్ సెంటర్‌లో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ మాట్లాడుతూ రోజురోజుకీ హత్యాచారాలు ఎక్కువవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో మహిళలపై దాడులను అరికట్టడానికి పటిష్టమైన చర్యలను రూపొందించాలని పేర్కొన్నారు. విద్యార్థినీలపై జరుగుతున్న సంఘటనన్నిటిపై ఎస్‌ఎఫ్‌ఐ ఖండిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ రాంకుమార్, జిల్లా కమిటీ సభ్యులు, నరసాపురం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జి.సూరజ్, డి.అనిల్ బాబు, పట్టణ కమిటీ సభ్యులు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పాల్గొన్నారు.



నరసాపురం : ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన విద్యార్థుల ర్యాలీ

ఎస్‌కెఎస్‌డి మహిళా జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

తణుకు: విద్యార్థినులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దానిని సాధించే ప్రయత్నంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా నిరాశపడకుండా పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలని న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ కె.ఆనంద్ అన్నారు. శనివారం ఎస్‌కెఎస్‌డి మహిళా జూనియర్ కళాశాలలో శనివారం జూనియర్ కళాశాల విద్యార్థినుల ఫ్రెషర్స్ డే వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ భూపతిరాజు హిమబిందు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ కలలు కనండి వాటిని సాకారం చేయండి అని అబ్దుల్ కలాం చెప్పినట్లుగా ప్రతీ విద్యార్థిని ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థితిలోకి రావాలన్నారు. ఎక్కువగా విద్యార్థులు సెల్‌ఫోన్ వాడటం వల్ల వారిలో జ్ఞాపకశక్తి, నిద్రలేమి వంటి అనేక సమస్యలకు గురౌతున్నారన్నారు. సెల్‌ఫోన్ వాడకం తగ్గించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి, చిట్టూరి రీనాసాయి, ట్రెజరర్ నందిగం సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజల చేరువలోకి పరిపాలన

ఎంఎల్ఎ బొలిశెట్టి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రతి పనికి మున్సిపల్ ఆఫీస్ వరకు వెళ్లకుండా ప్రతి వార్డులోనూ సచివాలయం ద్వారా ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని 25వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్‌తో పాటు అధికారులు వార్డ్‌లోని కూటమి నేతల సహకారంతో చక్కటి భవనాన్ని నిర్మించారని, ఇక్కడ పూర్తిస్థాయి సిబ్బందితో ప్రజా అవసరాలను తీర్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. వార్డులోని నేతలు తమ సొంత పనిలా చాలా వేగంగా, నాణ్యతతోనైన భవనాన్ని నిర్మించారని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఈతకోట తాతాజీ, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

టీచర్ ఇమ్మానుయేల్ ఆకస్మిక మృతి

పెనుమంట్ర : మండలంలోని మార్టేరు పెద్దపేటలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు, పాస్టర్ గంజి ఇమ్మానుయేల్(55) శుక్రవారం అర్ధరాత్రి ఆకస్మికంగా మృతిచెందారు. ఈయన గతంలో స్థానిక మండలంలోని మార్టేరు, ఆలమూరు, పెనుమంట్ర హైస్కూళ్లలో పనిచేశారు. ప్రస్తుతం ఇరగవరం, ఏలేటిపాడు హైస్కూల్లో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన భార్య గంజి ఐలత మేరీ ప్రస్తుతం పోడూరు మండలం జిన్నూరుపాలెం యుపి స్కూల్లో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈయన ఉపాధ్యాయుడు, పాస్టర్ కావడం వల్ల స్థానిక, పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించారు, సానుభూతి తెలిపారు.

డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూ

పాలకొల్లు : స్థానిక ఎఎస్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం విశాఖపట్నం సొల్యూషన్స్ ప్రై.లి, హైదరాబాద్ కంపెనీ వారు జూనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, జూనియర్ సాఫ్ట్‌వేర్ అసోసియేట్, ట్రెయినీ పోస్టులకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌కు కంపెనీ సిఇఒ కెవిఎస్.సాయికుమార్, ఇతర ప్రతినిధులు విచ్చేసి అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజ రాజేశ్వరి ప్రారంభించి ఎంపికైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ ప్రాంగణ ఎంపికలకు 60 మంది ఉద్యోగార్థులు హాజరయ్యారు. వీరిలో ఎస్ఎస్ఎం కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జెకెసి కోఆర్డినేటర్ కె.భద్రాచలం, కెకెసి మెంబరు శిరీష పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

ఆచంట: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయసాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆచంట నియోజకవర్గ ఎంఎల్ఎ పితాని తనయుడు పితాని వెంకట్ అన్నారు. శనివారం ఆచంట మండలం కొడమంచిలి చిన్నపేట గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాసేన రాజేష్, జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు, టిడిపి నేతలు చిలుకూరి శ్రీను, బండి వెంకటరమణ, రాపాక ఆనందరావు, చిలుకూరి చంటి మస్తేను, కుసుమే సర్పంమూర్తి, సతీష్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

భీమవరం టౌన్: ఈనెల 28న సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగనున్న భూ బాధితుల రాష్ట్రసదస్సు విజయవంతం చేయాలని సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. శనివారం భీమవరం ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో భూ బాధితుల రాష్ట్ర సదస్సు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ ప్రయివేటు భూములు వేలాది ఎకరాల భూములు అన్యాక్రాంతం కావడం జరిగిందన్నారు. ప్రజలు పోగొట్టుకున్న భూములు తిరిగి దక్కించేందుకు సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలకు సమాయత్తం చేయడంలో భాగంగా ఈనెల 28న విజయవాడలో సిపిఐ రాష్ట్ర కార్యాలయం దాసరి భవన్‌లో భూ బాధితుల రాష్ట్రసదస్సు నిర్వహిస్తున్నట్లు భీమారావు చెప్పారు. సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు సికిలే పుష్పకుమారి పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు

నరసాపురం: బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐసిడిఎస్ మమత అన్నారు. శనివారం నరసాపురం ఎంపిడిఒ కార్యాలయంలో చైల్డ్ మ్యారేజ్ ప్రొటెక్షన్ కమిటీ ఒక్కరోజు ట్రైనింగ్ నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఒ ఊర్మిళ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మమత మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

మత్స్యకారుల వలలో కొండచిలువ

పెనుగొండ: రోజువారి లాగే చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు వలలో కొండచిలువ చిక్కుకోవడంతో కంగారు పడ్డారు. సిద్ధాంతం గ్రామానికి చెందిన మల్లాడి రాంబాబు అనే మత్స్యకారుడు శనివారం ఉదయం వశిష్ట గోదావరిలోకి చేపల వేటకు వెళ్లగా అతని వలకు 12 అడుగుల కొండచిలువ చిక్కుకుంది. చుట్టుపక్కల వారు భయపడి కొండచిలువ చనిపోయిందని తెలిపారు. ఇది ప్రమాదకరమైన విష జంతువు అని, ఇది ఎవరినైనా కాటేస్తే ప్రాణాలు పోతాయని తెలిపారు.

వ్యాధులపై అవగాహన అవసరం

మొగల్తూరు : కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మొగల్తూరు పిహెచ్‌సి వైద్యులు ఒ.దినేష్ కుమార్ సూచించారు. మొగల్తూరు పంచాయతీ పరిధి గొల్లగుంటలో వర్షాకాలంలో దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, కాలానుగుణంగా వచ్చే జ్వరాలు, వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. సిహెచ్‌ఒ విజయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి కె.శ్రీనివాస్, ఎఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెనుమంట్ర : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల రాజోలు బాలికల పాఠశాల, కళాశాలల్లో ఐదోతరగతి, 6వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రిన్సిపల్ డి.లలితకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 39 సీట్లు, 6వ తరగతిలో 11 సీట్లు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపిసిలో 5, బైపిసిలో 6 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె వెల్లడించారు. ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటలలోపు పాఠశాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆధార్, టిసి, మార్కుల లిస్టు, సంబంధిత సర్టిఫికెట్లతో పాఠశాలలో సంప్రదించాలన్నారు. ఆదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయిస్తామని ఆమె పేర్కొన్నారు.

పశుగణన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

భీమవరం: అఖిల భారత పశుగణన సెప్టెంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ నాగరాణి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం పశుగణనకు సంబంధించిన వాల్‌పోస్టర్లను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 5,25,204 గడపలు ఉండగా పశుసంవర్ధకశాఖ సిబ్బంది గడపగడపకూ సర్వే నిర్వహించనున్నారు. సర్వే కోసం 40 మంది అసిస్టెంట్ డైరెక్టర్లు, వెటర్నరీ డాక్టర్లు సూపర్ వైజర్లుగా నియమించి వీరితోపాటు 240 మంది సిబ్బందిని ఎన్యూమరేటర్లుగా నియమించినట్లు జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ కె.మురళీకృష్ణ తెలిపారు.

దారి దోపిడీ దొంగల అరెస్ట్

భీమవరం టౌన్: దారి దోపిడీలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు జిల్లా అడిషనల్ ఎస్‌పి వి.భీమారావు తెలిపారు. స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసు వివరాలను ఆయన వెల్లడించారు. కాళ్ల మండలం కోపల్లె గ్రామానికి చెందిన రమేష్ భీమవరం మండలం చినఅమిరం గ్రామంలో ఈనెల 21 తేదీన హల్దీ ఫంక్షన్ ఫొటోలు తీసి తిరిగి ఇంటికి వచ్చే ప్రయత్నంలో దారి దోపిడీ జరిగింది. రమేష్ చినఅమిరం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్‌కి వచ్చేసరికి సెంటర్లో ఉన్న కొడాలి సతీష్, బిరుదు గర్ల నరేష్, గోడవటి ఉదయ్ కుమార్, తెనాలి దావీదు రమేష్‌ను అడ్డగించి, కత్తి చూపించి, భయపెట్టి, అతని వద్ద ఉన్న పర్సనల్ వస్తువులు లాక్కోవడంతో రమేష్ ఈనెల 23న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన టూ టౌన్ సిఐ కాళీ చరణ్ జిల్లా ఎస్‌పి ఆదేశాలతో ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.15 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే సతీష్‌పై గతంలో ఒక హత్య కేసు ఉందని, మరో ఇద్దరు పాత నేరస్తులే అన్నారు. ఈ నలుగురిపై రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ రెహమాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814



ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచి సుబ్బారావు

ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కాళ్ల

దొడ్డనపూడి గ్రామానికి చెందిన ఇద్దరు ప్రమాదబాధితులకు వైద్యఖర్చులకు సర్పంచి కొల్లి సుబ్బారావు శనివారం ఆర్థికసాయం అందజేశారు. దొడ్డనపూడి గ్రామానికి చెందిన పోతురాజు ఇస్మాయిల్, తెనాలి అబ్రహంలు ఇటీవల ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న గ్రామ సర్పంచి కొల్లి సుబ్బారావు శనివారం ఇస్మాయిల్, తెనాలి అబ్రహంలను పరామర్శించారు. వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. దొడ్డనపూడి సర్పంచి కొల్లి సుబ్బారావు వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.25 వేలు మొత్తం రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు.



ఎంపికైన అభ్యర్థులతో కళాశాల ఛైర్మన్, సిబ్బంది

వాసవి జిఎంఆర్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

స్థానిక శ్రీవాసవి జిఎంఆర్ డిగ్రీ కళాశాలలో ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి వారి సహకారంతో ఆఫ్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ విఎస్ఎన్.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఉద్యోగాలకు 135 మంది విద్యార్థులు హాజరవ్వగా 62 మంది విద్యార్థులు ఎంపికచేయబడ్డారని, వీరికి త్వరలో నియామక పత్రాలు అందజేస్తామని ఐసిఐసిఐ హెచ్‌ఆర్ టి.పవన్ కుమార్, హెచ్‌డిబి హెచ్‌ఆర్ బి.వెంకటేష్ తెలిపారు. ఎంపికైన వారికి సంవత్సరానికి రూ.2.8 నుంచి రూ.3.5 లక్షల జీతం, ఇన్సెంటివులు ఇవ్వబడతాయని తెలియజేశారు. ఎంపికైన ఉద్యోగ అభ్యర్థులకు కళాశాల ఛైర్మన్ గంధి సత్యనారాయణ, కళాశాల సెక్రటరీ, లయన్ వివిఎన్.లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్.సత్యనారాయణ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

తూతూమంత్రంగా గ్రామసభ : సిపిఎం

వీరవాసరం: ఉపాధి హామీ చట్టం గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభల్లో ఉత్తరపాలెం పంచాయతీలో జరిగిన గ్రామసభ మొక్కుబడిగా నిర్వహించడాన్ని ఉత్తరపాలెం సిపిఎం శాఖా కార్యదర్శి కేత జ్యోతిబసు విమర్శించారు. ఈమేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2024-25లో ఉత్తరపాలెం పంచాయతీ పరిధిలో ఏఏ పనులు చేయాలనే దానిపై పంచాయతీ వారు ఒక ప్రణాళిక ప్రవేశ పెట్టకపోవడం వారి అసమర్థతకు నిదర్శనం అన్నారు. రానున్న కాలంలో ఉత్తరపాలెం పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ చట్టం పనులు 100 రోజులు పనులు కల్పించడానికి గ్రామసభలో 15 అంశాలతో కూడిన ఒక రిపోర్టు సిపిఎం బృందం పాలా అజయ్ ఘోష్, జుత్తిగ శ్రీనివాస్, పాలా కోటేశ్వరరావు, కిలాడి సత్యనారాయణ, గ్రామ పెద్దలు చింతపల్లి శ్రీరాములు, వెంద్ర నాగబాబు, కేత సత్యనారాయణలు, అధికారులకు సమర్పించామని తెలిపారు.

ఎంఎల్ఎను కలిసిన మున్సిపల్ కమిషనర్

భీమవరం టౌన్: భీమవరం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వచ్చిన కె.రామచంద్రారెడ్డి శనివారం భీమవరం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు)ను మర్యాదపూర్వకంగా కలిశారు. భీమవరం పట్టణాభివృద్ధికి కృషిచేయాలని కమిషనర్‌కు ఎంఎల్ఎ సూచించారు.

మాజీ జెడ్‌పిటిసి సభ్యులు రామారావు అనారోగ్యంతో మృతి

ఆచంట : ఆచంట గ్రామానికి చెందిన ఆచంట పంచాయతీ మాజీ వైస్ ప్రెసిడెంట్(సిపిఐ), టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్‌పిటిసి బండి రామారావు(62) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు కలరు. బండి రామారావు గత కొంతకాలం నుంచి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ, డయాలసిస్ చేయించుకుంటూ అనారోగ్యంతో మృతిచెందారు. టిడిపి మండల నాయకులు, సిపిఎం నాయకులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలు శనివారం ఉదయం ఆచంటలో హిందూ సంప్రదాయం ప్రకారం నిర్వహించినట్లు ఆయన తమ్ముడు బండి సూర్యనారాయణ తెలిపారు. రామారావు మృతి పట్ల ఆచంట నియోజకవర్గ ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ, వెంకట్, జెడ్‌పిటిసి సభ్యులు ఉప్పలపాటి సురేష్ బాబు, టిడిపి నాయకులు గొడవర్తి శ్రీరాములు, కేతా మీరయ్య, నెక్కంటి ప్రభాకర్ రావు, తమ్మినీడి ప్రసాద్, బలుసు శ్రీరామ్మూర్తి, బీర నరసింహమూర్తి, మానేపల్లి సత్యనారాయణ, సిపిఎం నాయకులు తలుపురి బుల్లబ్బాయి, కృష్ణమూర్తి, జైరాజు సంతాపం వ్యక్తం చేశారు.

అలరించిన చిన్నారుల కృష్ణాష్టమి వేడుకలు

పెనుమంట్ర: ఐదేళ్ల లోపు చిన్నారులు చిన్ని కృష్ణుని వేషధారణతో అలరించారు. శనివారం మార్టేరు వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్న తరగతుల విద్యార్థుల కృష్ణ, రాధ వేషాలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ గుడిమెట్ల రామారెడ్డి, కోనాల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న గంగరాజు

జాతీయ లోక్ అదాలత్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

నరసాపురం: వచ్చేనెల 14వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై ప్రత్యేక దృష్టిసారించాలని, కక్షిదారులకు సమ న్యాయం అందించుటలో పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని నరసాపురం సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) జి.గంగ రాజు అన్నారు. శనివారం నరసాపురం కోర్ట్ హాల్‌లో పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ రాజీ చేయడానికి వీలుపడే కేసులను ముందుగా గుర్తించి ఇరుపార్టీలకు నోటీసులు ఇచ్చి, కౌన్సెలింగ్ ఇవ్వడం వల్ల కొన్ని కేసులను రాజీ చేయవచ్చునన్నారు. లోక్‌అదాలత్ ప్రాముఖ్యతను, ముఖ్యోద్దేశం కక్షిదారులకు వివరించాలని, ఇప్పటికే గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సుల ద్వారా కూడా లోక్‌అదాలత్ ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగిందన్నారు. గతంలో కంటే ఎక్కువ కేసులు రాబోయే జాతీయ లోక్‌అదాలత్ ద్వారా రాజీ చేయవలసిందిగా పోలీస్ అధికారులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) ఆర్.వరలక్ష్మి, అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) కె.శ్రీనివాస్, నరసాపురం పట్టణ సిఐ యాదగిరి హాజరయ్యారు.

ఖగోళ శాస్త్రవేత్త చంద్రశేఖర్‌కు నివాళులు

ప్రజాశక్తి - పెనుమంట్ర



చంద్రశేఖర్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఖగోళశాస్త్రంలో విస్తృత పరిశోధనలకు నోబెల్ బహుమతి విజేత సుబ్రహ్మణ్యం చంద్రశేఖర్ చరిత్రలో నిలిచిపోయారని మార్టేరు ఎస్‌విజి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సిసి.సూర్యనారాయణ రెడ్డి అన్నారు. చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా పాఠశాల సైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన సేవలను స్మరిస్తూ పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. మనిషి జీవితంలో బాల్య, కౌమార, యవ్వన, వృద్ధాప్య దశలున్నట్టే, నక్షత్రాల్లో కూడా పరిణామ దశలుంటాయని, వీటిల్లో చెప్పుకోదగ్గ దశలుగా రెడ్‌జెయంట్, వైట్‌డ్వార్ఫ్, సూపర్ నోవా, బ్లాక్‌హోల్ అనే దశలు ముఖ్యమైనవని అన్నారు. వీటి పట్ల అవగాహనను మరింతగా పెంచే సిద్ధాంతాలను, పరిశోధనలను అందించిన చంద్రశేఖర్ 1983లో భౌతికశాస్త్రంలో నోబెల్ పొందారని వక్తలు తెలిపారు. సాపేక్ష, క్వాంటం సిద్ధాంతాల్లోని అంశాల ఆధారంగా ఆయన నక్షత్రాల పరిణామాలకు సంబంధించిన పరిస్థితులను విశ్లేషించారని, ఒక నక్షత్రం వైట్‌డ్వార్ఫ్ దశకు చేరుకోవాలంటే ఎలాటి పరిస్థితులుండాలో చెప్పిన సిద్ధాంతమే 'చంద్రశేఖర్ లిమిట్'గా పేరొందినదని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు బిఎన్.దుర్గాదేవి, వై.రవీంద్ర, కె.నర్సింహారెడ్డి, సైన్స్ క్లబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాదాయ కౌలురైతుల సమస్యలపై అలుపెరుగని పోరు

వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - తణుకు



వెంకటస్వామికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

దేవాదాయ కౌలురైతుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి మద్దాల వెంకటస్వామి అని సిపిఎం పట్టణ కార్యదర్శి పివి.ప్రతాప్ అన్నారు. స్థానిక అమరవీరుల భవనం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ మద్దాల వెంకటస్వామి, సాధిస్తాం మీ ఆశయాలను, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్, సీనియర్ నాయకులు గార రంగారావు మాట్లాడుతూ మద్దాల వెంకటస్వామి దోపిడీ లేని సమాజం కోసం తుదిశ్వాస విడిచేవరకు పనిచేశారన్నారు. ఇరగవరం మండలం ఎంపిపిగా ఎంతో ఆదర్శంగా సేవలు అందించారని తెలిపారు. సిపిఎం డివిజన్ నాయకుడుగా, రైతు సంఘం రాష్ట్ర నాయకుడుగా ఎన్నో పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ రైతుల జీవితాల్లో వెలుగు రావడం లేదని అన్నారు. ఎన్నికల్లో మాత్రమే రైతులు గుర్తుకురావడం, తరువాత మర్చిపోవడం జరుగుతుందని విమర్శించారు. మద్దాల వెంకటస్వామి ఆశయ సాధన కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.రాజ్యలక్ష్మి, పి.ఉష పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పర్యవేక్షణ

ఉండి: ఉండి హైస్కూల్‌లోని అభివృద్ధి పనులను కలిదిండి రామచంద్రరాజు, జన్మభూమి పార్క్‌లలో జరిగే అభివృద్ధి పనులను కనుమూరి భరత్ శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉండి ఎంఎల్ఎ కనుమూరి రఘురామకృష్ణరాజు ఆదేశాల మేరకు తాను అభివృద్ధి పనులను పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు. మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, టిడిపి గ్రామ అధ్యక్షులు కాగిత బుజ్జి పాల్గొన్నారు.

కూలిన పాఠశాల భవనం

ఉండి: మండలంలోని అర్ధమూరు గ్రామంలోని సిబిసిఎన్‌సి పాఠశాల భవనం సగభాగం కూలిపోవడంతో విద్యార్థినీకి స్వల్ప గాయాలయ్యాయి. దీనికి సంబంధించి స్థానిక ఎంపిటిసి దంగేటి రామలింగేశ్వర రావు మాట్లాడుతూ తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు పక్కా భవనం లేదని, ఎన్నో ఏళ్లుగా తాము విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. గ్రామంలో మూతపడి ఉన్న సిబిసిఎన్‌సి పాఠశాలను తీసుకుని ఆ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు భవనంలోని కొంతమేర కూలిపోయి ఒక విద్యార్థినికి స్వల్ప గాయాలయ్యాయని, ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి తమకు పక్క భవనాన్ని నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు.



పురస్కారం అందుకుంటున్న వెంకటేశ్వరరావు

హెచ్ఎం వెంకటేశ్వరరావుకు పురస్కారం

నరసాపురం: మండలంలోని సరిపల్లి యుపి పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్న ప్రముఖ నాటక రచయిత, నటులు, దర్శకుడు తాళాబత్తుల వెంకటేశ్వరరావుకు అమరావతి తెలుగు వెలుగు పురస్కారం లభించింది. గుంటూరులో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలలో కళవాహిణి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఎపి హైకోర్టు న్యాయమూర్తి బి.కృష్ణమోహన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈయన రచించిన సైనిక శిల్పం, నాన్న నోచేస్తా అను నాటకాలకుగాను అవార్డ్ లభించింది. ఉత్తమ నాటక రచయితగా పురస్కారం అందుకున్న వెంకటేశ్వరరావును ఎంఇఒలు పి.పుష్పరాజ్యం, జి.జ్ఞాన ప్రకాష్, యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.మార్కండేయులు, జిల్లా కార్యదర్శి పి.కృష్ణకుమారి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాస్, జిఎస్ఎస్ఆర్.స్వామి, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.అజయ్ కుమార్, ఎన్‌వి. సత్యనారాయణ అభినందించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - నరసాపురం

ప్రతిఒక్కరూ నిత్య విద్యార్థులేనని, ప్రతిరోజు తెలుసుకోవలసిన కొత్త విషయాలు జీవితంలో ఎన్నో ఉంటాయని ఎపిపిఎస్‌సి మాజీ ఛైర్మన్ పిన్నమనేని ఉదయభాస్కర్ అన్నారు. శనివారం స్థానిక స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మరో అతిథి ఉన్నత విద్యాశాఖ మెంబర్ సూర్యచంద్రరావు మాట్లాడుతూ సాంకేతిక విద్యలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు ఈ దశ నుంచే ఒక ప్రణాళిక ప్రకారం భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం ఇంజనీరింగ్, పీజీ విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు, వెండి పతకాలతో పాటు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతిని ఉదయ భాస్కర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాలకవర్గ సభ్యులు భీమవరం ప్రసాద్, పివిఆర్, కీర్తి కుమార్, నరసింహారావు, జి.సత్యనారాయణ, ప్రిన్సిపల్ సురేష్ కుమార్, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



పట్టా అందుకున్న విద్యార్థులు

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామానికి చెందిన తానేటి నీరజ C/o.తానేటి రవి కు చెందిన R7872905 నెంబర్ గల పాస్ పోర్ట్ ఆలమూరు నుంచి పాలకొల్లు బస్సులో వెళ్తుండగా జిన్నూరు వచ్చేసరికి నా బ్యాగ్ పోయినది. ఆ బ్యాగ్‌లో విశాఖపట్నం వారి జారీ చేసిన R7872905 నెంబర్ గల పాస్పోర్ట్ మరియు కొన్ని విలువైన పత్రాలు పోయినవి. కావున నా పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సు నందు సంప్రదించగలరు.

అడ్రస్ : తానేటి నీరజ, C/o.తానేటి రవి, ఇంటి నెంబర్ 3-6 జీడీఎం చర్చ్ ఆలమూరు, కోయేటిపాడు రోడ్డు, పెనుమంట్ర మండలం, పశ్చిమగోదావరి జిల్లా.
పిన్కో నెం. 534 126, సెల్ :7995731400.

ప్రకటన

మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A.No.661/2022 in O.S.No.445/2021

Between:
గుణ్ణం సూర్య శేఖర్ ...పిటీషనరు/వాది
Vs
తమ్మినీడి మురళీ కృష్ణ వగైరా ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To
2వ రెస్పాండెంట్:
నెక్కంటి వీర వెంకట కృష్ణ కుమార్ ప్రసాద్ చౌదరి, తండ్రి: సత్యనారాయణ, డోర్ నెం. 27-1-115, సుర్యతేజాస్ నగర్, పాలకొల్లు, పాలకొల్లు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - PJCJC

పై నంబరు దావా O.S.No.445/2021 రులో ది.24-03-2022 సం.తేదీన శ్రీకోర్టు వారు జారీచేసిన dismiss for default ఆర్డరును రద్దు పరచమని కోరుచూ I.A.No. 661/2022 రును పిటీషన్ దాఖలు చెయ్యగా ఈ పిటీషన్‌లో మీరు కోర్టు వారి నోటీసులు తీసుకోకుండా Avoid చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా మీ హాజరుకై ఈ పిటీషన్ వాయిదా ది.03-09-2024 సం. తేదీ అయినందున, ఈ తేదీన ఉదయం 10:30 గం.లకు మీరు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరయి మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకోవచ్చును లేని యెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడును.

చెరుకూరి మురళీధరరావు
నరసాపురం, అడ్వకేట్, పాలకొల్లు
తేది.20.08.2024 సెల్:9948222515

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో

E.P.No.08/2021 in O.S.No.02/2020

బిట్వీన్
చినిమిల్లి వెంకటేశ్వరరావు ...డిక్రీ హోల్డర్
Vs
యందం ప్రసాదరావు ...జడ్జిమెంట్ డెట్టార్
టు
యందం ప్రసాదరావు, S/o.అప్పలనాయుడు వ.35 సం.రాలు, పురుషుడు, వ్యాపారం. LIG-132, హౌసింగ్ బోర్డు కాలనీ, పాలకొల్లు -534260

నెంబరు EP గ్రంథములో జడ్జిమెంట్ డేటార్ యొక్క ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది 17-09-2024వ తేదీన ఉ.గం.10.30ని.ల లగాయతు పైన తెలిపిన కోర్టు నందు వేలం ద్వారా విక్రయించబడును. కావున కావలసిన వారు వేలంలో పాల్గొని క్రియం పొందగలరు.

షెడ్యూలు : పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు సబ్-రిజిష్ట్రారులో చేరిన పాలకొల్లు మండలం, సబ్బేవారిపేట, పాలకొల్లు రూరల్ గ్రామ పంచాయతీలో గల RS.no.88/5 లోగల 157-4-72 చ.గ. స్థలం మరియు అందులోగల ఆర్.సి.సి. భవనము అసిస్మెంట్ నెం.477 old డోరనెం.2-120, 2-120/1. 2-120/2, 2-120/3 కొత్త డోరనెం.2-130, 2- 130/1, 2-130/2, 2-130/3 హద్దులు
తూర్పు :15 అడుగుల రోడ్డు 29.0 అ
పడమర : 15 అడుగుల రోడ్డు 34.0 అ
దక్షిణము: పాలకొల్లు టు పెనుమదం రోడ్డు 45.0 అ
ఉత్తరం : ఇరిగేషన్ బోదె 45.0 అ.
ఈ హద్దుల మధ్య గల ఎలక్ట్రికల్ ఫిట్టింగ్ మరియు అందులో గల సర్వ్వక్కులు లీజుమెంటు హక్కులతో సహా
ఆస్తి విలువ = Rs.50,00,000/-
అమీనా విలువ = Rs.51.00,000/-
DHR విలువ = Rs.48.30.006/-
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
పాలకొల్లు యం.వెంకట రామిరెడ్డి
తేది.23/8/2024 అడ్వకేటు

ఆరోగ్యంపై దృష్టి సారించాలి

నరసాపురం: ప్రస్తుత వాతావరణ మార్పుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ముందుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నరసాపురం ఏరియా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ప్రియ, డాక్టర్ భారతి అన్నారు. శనివారం వాతావరణ మార్పులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై న్యాయశాఖ ఉద్యోగులకు వైద్యులు తగిన సూచనలిచ్చారు. కాచి చల్లార్చిన గోరువెచ్చని నీరు, పోషకాహారం తీసుకోవాలన్నారు. తాజా కూరగాయలు, పండ్లు వాడాలని తెలిపారు. యుపిహెచ్‌సి, మున్సిఫ్ స్ట్రీట్ వైద్య సిబ్బంది, న్యాయశాఖ ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి, పాల్గొన్నారు.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.18/2024, O.S.15/2019

Between:
మంగళగిరి శ్రీనివాసరావు ...DHR/వాది
Vs
కనిపోలి విజయలక్ష్మి ...JDR/ప్రతివాది

ప్రకటన

పై నెంబరు దావా గ్రంథములో JDR/ప్రతివాది అయిన కనిపోలి విజయలక్ష్మి, W/o.నాగేశ్వర రావు, స్త్రీ 50 సంగలు, వ్యాపారం, డోరునెం. 1-6-8, 32వ వార్డు శాలి వారి వీధి, కడకట్ల, తాడేపల్లిగూడెం-1 వారు శ్రీకోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనకకాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా JDR/ప్రతివాది గారి యొక్క Adress నకు నోటీసు పంపించగలందులకు శ్రీకోర్టు ఆర్డరు వేసినారు. గాన JDR/ప్రతివాది గారు ది.10.9.2024వ తేదీన పైన తెలిపిన కోర్టునకు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. అట్లు కాని ఎడల మిమ్ములను పరోక్షంగా తీర్మానించబడుదురని యిందుమూలముగా మీకు తెలియపర్చడమైనది.

//కోర్టు వారి ఆర్డరుతో//
ఎస్.ఎన్.తాజుద్దీన్ బాబా
తాడేపల్లిగూడెం DHR/వాది తరుపు న్యాయవాది
తేది.24-8-2024 సెల్: 9949014216

దావా సమను ప్రకటన

మహారాజశ్రీ పాలకొల్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు జుడిషియల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో

O.S.No.140/2022

Between:
రేపాక విజయశాంతి ...వాది
Vs
చేగొండి మాణిక్యాలరావు, S/o.స్వామి నాయుడు, పాలకొల్లు, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా., ఎ.పి. ...ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తం శ్రీకోర్టు వారు పై నెంబరు దావాను ది.2-9-2024 సంగ తేదీకి వాయిదా వేసినారు. కాబట్టి ప్రతివాది పై నెంబరు దావాలో ది.2-9-2024 సంగ తేదీన ఉదయం గం.10.30 నిగలకు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని శ్రీకోర్టు వారు ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కానిచో ప్రతివాది పరోక్షమందు పై నెంబరు దావాను శ్రీకోర్టు వారు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
కోడూరి వెంకటేశ్వరరావు
పాలకొల్లు అడ్వకేటు, పాలకొల్లు
తేది.5-8-2024 సెల్: 9441750937


మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.P.No.27/2024

Between:
పిటీషనరు : తణుకు శ్రీను
మరియు
రెస్పాండెంట్లు :
1.పెనుమంట్ర విజయ - తణుకు
2.పొలమూరు సుబ్బలక్ష్మీ- తణుకు
3.రామాయణ దుర్గారావు - తణుకు
4.పొలమూరు నారాయణమ్మ - తణుకు
5.కంకిపాటి సారద - తణుకు
6.భువ్వపు బుజ్జి - తణుకు
7.కోడవల్లి బేబి - తణుకు
8.సిర్రా లక్ష్మీ - తణుకు
9.కంకిపాటి మునియ్య - కాపవరం
10.దుందూరు వరలక్ష్మీ - తణుకు
11.సిర్రా భవానీ - పెరవలి
12.చోడిశెట్టి దుర్గారావు - తణుకు
13.ఉండ్రాజవరపు మంగమ్మ - తణుకు
14.కలవగుంట హరిబాబు - తణుకు
15.సిర్రా జ్యోతి - దువ్వ
16.శ్రీరామ చీట్‌ఫండ్ - తణుకు
17.ఉండ్రాజవరపు సువర్ణ - తణుకు
18.కందవల్లి రమణ- తణుకు
19.ఉండ్రాజవరపు శ్రీను - కాకరపర్రు
20.ఉండ్రాజవరపు లక్ష్మీ - తణుకు
21.పేకేటి రాజేష్ - తణుకు
22.భరతాల రమణ - తణుకు
23.పొలమూరు అనంతలక్ష్మీ - కొమరవరం
24.శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఫైనాన్స్ - రాజమండ్రి
25.పల్లివిల రాము - తణుకు
26.మర్రి మరియమ్మ - దమ్మేను
27.కె.నాగబాబు - తణుకు
28.సిర్రా మంగ - రాజమండ్రి
29.కొల్లు లావణ్య - దువ్వ
30.సిర్రా గౌతమి - దువ్వ
31.చోడలవడ మణి - తణుకు
32.సిర్రా రత్నం - దమ్మేను
33.ఆఫీషియల్ రిసీవర్ - ఏలూరు.

పై నెంబరు Insolvency గ్రంథం నందు రెస్పాండెంట్లుకు చెల్లించవలసిన బాకీలు చెల్లించే స్తోమత లేని కారణముగా పిటీషనర్ను Insolvent గా Declare చేయమని కోరుచూ దాఖలు చేసిన పిటిషను ది.30-8-2024నకు రెస్పాండెంట్లు appearance నిమిత్తం వాయిదా వేసినారు. సదరు విషయము రెస్పాండెంట్లకు General Public నకు సమాచారం నిమిత్తం కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

//By Order//
కె.ఆనంద్ కుమార్
తణుకు పిటీషనరు తరుపు అడ్వకేట్
తేది.22-8-2024 సెల్: 9440976790



ప్రజాశక్తి

పశ్చిమగోదావరి జిల్లా

8 పేజీలు
25 ఆగస్టు 2024

Advt.feature

వలవల శ్రీరామమూర్తి సంస్మరణ ప్రత్యేక అనుబంధం

ఉపాధ్యాయ వృత్తిని పదేళ్ల సర్వీసు ఉండగానే తృణప్రాయంగా వదిలి ఉద్యమబాట పట్టిన ఘనత ఆయన సొంతం. ఉపాధ్యాయ సమస్యలతోపాటు రైతాంగ సమస్యలపై గళమెత్తడంతోపాటు సమస్య పరిష్కారమయ్యే వరకూ ఆందోళనలు సాగించడం ఆయన ప్రత్యేకత. ఆయనే అంతా ముద్దుగా 'మాస్టారు' అని పిలుచుకునే వలవల శ్రీరామ్మూర్తి తన మరణానంతరం కళ్లతోపాటు దేహాన్ని సైతం దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

..2లో

ఉపాధ్యాయుడి నుంచి ఉద్యమనేతగా..

- ఆదర్శ నేత వలవల శ్రీరామ్మూర్తి
- అందరికీ 'మాస్టార్'గా సుపరిచితులు
- రైతు, ప్రజా ఉద్యమ నేతగా అవిరళ కృషి
- నేడు పాలకొల్లులో సంస్మరణ సభ

శ్రీరామమూర్తి గార్కి విప్లవ జోహార్లు



నిస్వార్థ ప్రజాసేవకులు, నమ్మిన సిద్ధాంతంకోసం చివరిశ్వాస వరకు, పనిచేసిన ధన్యజీవి
ఆదర్శాలను ఆచరించిన త్యాగమూర్తి, నేత్రాలు, దేహం దానంచేసిన ఆదర్శనేత...
ఉమ్మడి, ఐక్య ఉపాధ్యాయ ఉద్యమనేత...
పాత మొగల్తూరు, పోడూరు సమితి యుటిఎఫ్ ఉద్యమ నిర్మాత...
ఎందరో యుటిఎఫ్ కార్యకర్తలను ప్రోత్సహించి
నాయకులుగా తీర్చిదిద్ది, నిరంతర మార్గదర్శకత్వంతో
పాలకొల్లు ప్రాంత యుటిఎఫ్ ఉద్యమాన్ని అన్ని సందర్భాలలో
పరుగుల పెట్టించి యుటిఎఫ్ ఎర్రజెండాను సమున్నతంగా సగర్వంగా నిలబెట్టిన
కామ్రేడ్ "వలవల శ్రీరామమూర్తి"గారికి
విప్లవ జోహార్లు తెలియజేస్తూ...

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి గారు
సిపియం సీనియర్ నాయకులు, పాలకొల్లు
జననం : 03-06-1935 మరణం: 17-08-2024

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

UTF 50 YEARS 1974 - 2024

పాలకొల్లు మండలశాఖ	యలమంచిలి మండలశాఖ
పాలకొల్లు పట్టణశాఖ	పోడూరు మండలశాఖ

విప్లవ వీరుడు 'వలవల శ్రీరామమూర్తి' గార్కి విప్లవ జోహార్లు



కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి
సిపిఎం సీనియర్ నేత, పాలకొల్లు
జననం : 03-06-1935 మరణం : 17-8-2024

పీడిత వర్గాల కోసం ఉపాధ్యాయ వృత్తిని విడిచిపెట్టి
చివరకు 'పార్థీవ శరీరాన్ని' కూడా ఆదర్శంగా మెడికల్ విద్యార్థుల పరీక్షలకు అందజేసిన
త్యాగశీలి, దీనజన బాంధవుడు, ఆదర్శ ప్రజానాయకులు, సీనియర్ సిపిఎం, ఉపాధ్యాయ, రైతు నాయకులు
కామ్రేడ్ **వలవల శ్రీరామమూర్తి** గార్కి విప్లవ జోహార్లు...

భార్య : వలవల చల్లాలమ్మ (లేటు)

కుమారులు - కోడళ్ళు :
వలవల రామకృష్ణ - సుబ్బా మణి
వలవల రవీంద్రనాథ్ - రవిశ్రీ

కుమార్తె - అల్లుడు :
నార్ని అనసూయ (లేటు) - నాగేశ్వరరావు

మనమలు - మనమరాండ్రు :
సూర్యప్రకాష్ - దుర్గా రామలక్ష్మి
శ్రీరామ్ - సూర్యమణి దీపిక
మేడిచర్ల సృజన - వెంకట రవికిరణ్ భవహర్
నార్ని సుధీర్ - కృష్ణాంజలి
నార్ని వెంకట శ్రీరామమూర్తి - ప్రసన్న మల్లికాదేవి
రావి శాంతి - సత్య సురేష్

మునిమనమరాండ్రు - మునిమనుమలు :
నితీష, పర్ణిక, సాయి మనస్వి, షణ్ముకేష్, కార్తీక్, శేషు శ్రీరామ్, లక్ష్మీసాయి శ్రీరామ్, లక్ష్మీసాయి శ్రీనివాస్,

సంస్మరణ సభ : ది.25-8-2024 ఆదివారం ఉదయం 9 గం॥లకు పాలకొల్లు, పూలపల్లి మలుపు వద్ద, అంబేద్కర్ భవనంలో (ఎండిఒ ఆఫీస్ దగ్గర)

ఉపాధ్యాయుడి నుంచి ఉద్యమ నేతగా..

సిపిఎం సీనియర్ జిల్లా నాయకులు, ఉపాధ్యాయ జిల్లా ఉద్యమ నిర్మాతల్లో ఒకరు, రైతునేత వలవల శ్రీరామ్మూర్తి (90) ఈ నెల 17న అనారోగ్యంతో చికిత్స పొందుతూ రాజమండ్రిలో తుదిశ్వాస విడిచారు. శ్రీరామ్మూర్తి మృతి వార్త కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతోపాటు జిల్లాలోని పార్టీ శ్రేణులు, ఉపాధ్యాయులు, రైతు, ప్రజాసంఘాల కార్యర్తలను, ప్రజా ఉద్యమాల శ్రేయోభిలాషులను ఎంతగానో కలచివేసింది. ఆయన 70 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానంలో ఎంతో ఆదర్శాన్ని, అనుభవాలను మిగిల్చి వెళ్లారు. ఆయనకు ఘనంగా నివాళులర్పించడంతోపాటు ఆయన కృషిని తలచుకుని ప్రస్తుత, భావి తరాలు ఎంతోస్ఫూర్తిని పొందాల్సి ఉంది.



ఉద్యమ ప్రస్థానం

1935లో పాత నర్సాపురం తాలూకా మొగల్తూరు సమితి పరిధిలోని అంటే ప్రస్తుత యలమంచిలి మండలం ఇలపకుర్రు శివారు మట్లపాలెం పంచాయతీ పరిధిలోని నార్నిమెరక గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో శ్రీరామ్మూర్తి జన్మించారు. కీర్తిశేషులు వలవల సూర్యనారాయణ, నాగభూషణం తల్లిదండ్రులు. నలుగురు అన్నదమ్ముల్లో శ్రీరామ్మూర్తి మూడో వారు. ఒక సోదరి. శ్రీరామ్మూర్తి కుమారుడు రామకృష్ణ, రవీంద్రనాథ్, ఒక కుమార్తె అనసూయ (మరణించారు). 1953లో అడవిపాలెంలో బేసిక్ టీచర్స్ ట్రెయినింగ్ పూర్తి చేశారు. తరువాత ఉద్యోగంలో చేరారు. నార్నిమెరకలో ప్రారంభోద్యోగం, ఆపై గోపాలపురం, మామిడితోట, వడ్డిలంక, లక్ష్మిపాలెం, కలెక్టరువారిపేట, కలగంపూడిలో ఉపాధ్యాయునిగా ఎంతో ఆదర్శంగా పని చేశారు. ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారు. సాధారణ ఉపాధ్యాయునిగానే కాకుండా సామాజిక స్పృహతో ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణానికి పూనుకున్నారు. ఉపాధ్యాయ ఉద్యమ నేతలు చెన్నుపాటి లక్ష్మయ్య స్ఫూర్తి, ఆదర్శంతో దాచూరి రామిరెడ్డి, అప్పారి వెంకటస్వామి, పెన్మెత్స సుబ్బరాజు, ఎస్ఆర్.పోలిశెట్టి ప్రత్యేక ప్రోత్సాహంతో జిల్లా ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణంలో తొలిరోజుల్లో చాలా ముఖ్యపాత్ర వహించారు. ఉపాధ్యాయ సంఘం జిల్లా ఆఫీసు బేరర్‌గా, రాష్ట్ర కౌన్సిలర్‌గా ఉద్యమ బాధ్యతలు నిర్వహించారు. ఎయిడెడ్ స్కూళ్లను ప్రభుత్వం విలీనం చేసుకోవాలనే ఉద్యమంలో ముఖ్యపాత్ర వహించారు. పలు ప్రాంతాల్లో ఆనాటి నాయకుల వలె సైకిల్‌పైనే ప్రయాణించి ఉద్యమ నిర్మాణానికి కృషి చేశారు. అక్కడే ఆగిపోకుండా సమసమాజ నిర్మాణంవైపు ఆలోచనలు బలపడ్డాయి. సిపిఎం నేతలు ఉద్దరాజు రామం, అల్లూరు సత్యనారాయణ, ఆర్.సత్యనారాయణరాజు (ఆర్ఎస్) ప్రోత్సాహం, స్ఫూర్తితో పార్టీ సభ్యుడయ్యారు. పెద్ద ఉద్యమం గల పాత నర్సాపురం తాలూకా ఉద్యమ అవసరాల రీత్యా పార్టీ కోరిన వెంటనే 1986లో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. పూర్తికాలం కార్యకర్తగా తన జీవితాన్ని అంకితం చేశారు. ఉద్యోగమే సర్వం అనుకోకుండా ప్రజల కోసం పని చేయాలనే లక్ష్యాన్ని ఎంచుకున్నారు. కుటుంబ సభ్యులు కూడా సహకరించడం గొప్ప విషయం. తొమ్మిది సంవత్సరాల సర్వీసును తృణప్రాయంగా త్యాగం చేశారు. బాధ్యత స్వీకరణ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య సాహిత్య పుస్తకాలను బాగా అధ్యయనం చేయాలని ప్రోత్సహించారని, బాధ్యతలు తీసుకునేలా స్ఫూర్తినిచ్చారని ఒకానొక సందర్భంలో తెలిపారు. అదే స్ఫూర్తితో చివరి వరకు మంచి పేరు తెచ్చుకునేలా పని చేసి ఎంతో తృప్తి పొందానని ఇటీవల ఎంతో ఆనందంతో శ్రీరామ్మూర్తి స్వయంగా చెప్పారు.

నర్సాపురం డివిజన్ కార్యదర్శిగా, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యునిగా దీర్ఘకాలం సమర్థవంతంగా పని చేశారు. సహచరుడు కేతా సూర్యారావు ఇతర టీము సభ్యులతో పార్టీ, ప్రజారంగాల అభివృద్ధికి విశేష కృషి చేశారు.

రైతునేతగా విశేష కృషి..

ప్రజారంగ బాధ్యతగా స్వచ్ఛందంగా రైతు ఉద్యమ బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షునిగా, ఉమ్మడి రాష్ట్ర కమిటీ సభ్యునిగా బాధ్యత గొప్పగా నిర్వహించారు. ఈ ప్రాంతంలో వరి, కొబ్బరి, ఆక్వా, తమలపాకు, సరుగుడు, ఉప్పు, కూరగాయలు, పాడి, పండ్లతోటల రైతుల సమస్యలపై నిరంతరం విశేష కృషి చేశారు. లక్ష్మిపాలెం స్లూయిస్ సమస్యపై సంవత్సరాలు తరబడి రైతునాయకునిగా పట్టుదలతో కృషి సాగించారు. సదస్సుల నిర్వహణ, ప్రజాప్రతినిధులకు, మంత్రులకు, జిల్లా అధికారులకు రాయబారం, గ్రామసభల్లో ప్రజాప్రతినిధులతో తీర్మానాలు, ధర్నాల్లో ముఖ్యపాత్ర వహించారు. అప్పట్లో సమస్య తాత్కాలికంగా పరిష్కారమైంది. మళ్లీ ఇటీవల గేటు విరిగి తీవ్ర సమస్య వచ్చింది. ప్రస్తుతానికి మంత్రి నిమ్మల రామానాయుడు చొరవతో రిపేర్లతో తాత్కాలికంగా పరిష్కరించినా శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాల్సి ఉంది. కొబ్బరికి నల్లితెగులు వచ్చినప్పుడు, ధర బాగా పడిపోయిన సందర్భంలోనూ, తమలపాకు రైతులకు గోదావరి వరద ముంపునకు నష్ట పరిహారానికి అర్హత లేదని ప్రభుత్వాలు, అధికారులు చెప్పేవారు. ఈ సమస్యపై పలుసార్లు సదస్సుల నిర్వహణ, అధికారులకు రాయబారాలు నడిపి నష్టపరిహారం వచ్చేలా చేయడంలో కీలకపాత్ర వహించారు. తమలపాకు రైతులకు ఎంతో మేలు జరిగేలా కృషి చేశారు. బ్యాంకు కెనాల్ ఆయకట్టుకు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు సిద్ధాంతం-దొంగరావివాలెం వద్ద గోదావరిలో నీటి లభ్యత నాటి ప్రభుత్వం, అధికారుల దృష్టిలో లేదు. దీనిపై రైతుసంఘ నాయకులతో కలిసి అధికారులను స్వయంగా తీసుకెళ్లి నీటి లభ్యత చూపించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఇంజిన్ల ద్వారా నీటి మళ్లింపునకు, ఆ తర్వాత కాలంలో శాశ్వత లిఫ్టు ఏర్పాటుకు ఇది ఎంతగానో దోహదం చేసింది. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆశ్చర్యానికి గురయ్యారు. రైతు సంఘం కృషి, ఉద్యమాల ద్వారా వేలాది ఎకరాల్లో నీటిఎద్దడి సమస్య పరిష్కారమైంది. ఆయన ప్రదర్శించిన చొరవ, పట్టుదల, మొక్కవోని దీక్ష ఎంతో ప్రశంసనీయమైంది. రైతులు, కౌలురైతులు, రైతుమిత్ర గ్రూపులను సమీకరించి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. రాజకీయాలకు అతీతంగా అందరి మన్ననలు పొందారు.

కష్టాలొచ్చినా ఆశయంతో మున్ముందుకే..

ఉద్యమ జీవితంలో సహజంగా వచ్చే ఒడిదుడుకులతోపాటు కుటుంబ జీవితంలోనూ గట్టి ఎదురుదెబ్బలు తగిలినా ఎంతో దృఢంగా నిలబడ్డారు. 2002లో కుమార్తె చనిపోయారు. కోవిడ్ సమయంలో భార్య చల్లాలమ్మ కన్నుమూశారు. శ్రీరామ్మూర్తిసైతం కోవిడ్ బారిన పడి తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. భార్య మరణ వార్త కొద్దిరోజుల వరకు ఆయనకు తెలియదు. ఈ ఘటనలు ఆయన మనస్సును తీవ్రంగా బాధించినా కుంగిపోలేదు. కష్టాల్లోనూ, వృద్ధాప్యంలోనూ ఉద్యమ పథాన్ని వీడకుండా చివరి శ్వాస వరకు మొక్కవోని దీక్షతో ఓపిక, శక్తి మేరకు పని చేశారు. కమ్యూనిస్టు చైతన్యాన్ని, దృఢత్వాన్ని ప్రదర్శించారు.

శ్రీరామ్మూర్తి ఉద్యమ సహచరుడు, పోరాట యోధుడు కేతా సూర్యారావు తన ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో కష్టాలు, ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. ఎన్నో ఎదురుదెబ్బలు సైతం తగిలాయి. కేసులు, నిర్బంధం, కారాగారవాసంతోపాటు భార్య, కుమారుడు, కుమార్తె, కోడలు, మనుమడు చనిపోయినా చలించని సూర్యారావు మనోధైర్యాన్ని శ్రీరామ్మూర్తి పదేపదే ఉటంకిస్తూ తన బాధను దిగమింగుకునేవారు. శ్రీరామ్మూర్తి సహజంగానే సాహిత్య, సంఘసేవాభిలాషి. ప్రజాశక్తి, రైతువాణి, ఐక్యఉపాధ్యాయ, సాహిత్య ప్రస్థానం, మార్క్సిస్టు పత్రికలకు స్వయంగా ఎంతో శ్రద్ధతో చందాలు కట్టించేవారు. సాహితీకారులతో పలు సందర్భాల్లో సాహిత్యగోష్టులు నిర్వహించేవారు. లయన్స్ క్లబ్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణకు, రోగులకు చికిత్స చేయించడంలో ఎంతో శ్రద్ధ చూపేవారు. వయస్సు మీద పడి చూపు సహకరించకపోయినా స్వయంగా మోటారు సైకిల్ నడపలేని స్థితిలో 'ఇక నాకెందుకులే' అనుకోకుండా, విశ్రాంతి తీసుకోకుండా ఎర్రా అజయ్‌కుమార్, పోలిశెట్టి గోఖలే ఇతరుల సహకారంతో విరాళాల వసూళ్లకు, పత్రికలు, ప్రజాసంఘాల సభ్యత్వ చేర్పింపునకు, సాహితీ సేవాకార్యక్రమాలకు పూనుకుని స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలిచేవారు. ఉద్యమ జీవనంలో తనకంటే చిన్నవారిని సైతం గౌరవంగా చూసేవారు. సమావేశాలు, సమయపాలన పట్ల అత్యంత శ్రద్ధ చూపేవారు. విషయాన్ని నిర్మొహమాటంగా, సూటిగా చెప్పేవారు. ఆయన తన పనిలో లోపాలను ఆత్మ విమర్శనాపూర్వకంగా అంగీకరిస్తూనే ఎదుటివారు తన పనిలో గుర్తింపజేసిన లోపాలను, విషయాలను ఎంత నమ్రతతో స్వీకరించే గొప్పలక్షణం శ్రీరామ్మూర్తి సొంతం.

తుది శ్వాస వరకు నమ్మిన ఆశయమే ఆదర్శంగా..

సాధారణ రైతు కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయునిగా జీవితం ప్రారంభించిన శ్రీరామ్మూర్తి తొలుత సంఘ చైతన్యం.. క్రమంగా సోషలిస్టు సమసమాజ స్ఫూర్తితో, ఎర్రజెండా ఆదర్శంతో ఉద్యమ నాయకునిగా ఎదిగారు. పరుల కోసం పాటుపడుతూ ఎంతో విలువైన జీవితాన్ని గడిపి మార్గదర్శి అయ్యారు. మరణానంతరం తన కళ్లు, దేహం సమాజానికి దానం ఇచ్చి జీవించి ఉన్నప్పుడే కాకుండా మరణించి కూడా జీవిస్తున్న ఆదర్శమూర్తి. సుఖవంతమైన జీవితం గడపటానికి అవకాశమున్నా స్వచ్ఛందంగా వదులుకుని పీడిత ప్రజల విముక్తి కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం సాధారణ జీవితాన్ని గడిపి కమ్యూనిస్టు ఆదర్శాన్ని, ఆచరణను ప్రదర్శించారు. ఆయన నిస్వార్థ ప్రజాసేవకు అంకితం కావడంతోపాటు కుటుంబ సభ్యులను సైతం అభ్యుదయ భావాలతో ప్రజా ఉద్యమాలకు సానుభూతిపరులుగా తీర్చిదిద్దారు.

తన బాధ్యతగా కుటుంబాన్ని చక్కగా తీర్చిదిద్దారు. మధ్యతరగతి కుటుంబ నేపథ్యమైనా ఏనాడూ ఊగిసలాట, నిరుత్సాహాన్ని ప్రదర్శించకపోవడం, నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా ఉండటం విశేషం. పలు సందర్భాల్లో పార్టీకి, ప్రజాసంఘాలకు ఆర్థిక తోడ్పాటు అందించారు. కుమారులతోపాటు కోడళ్లు సుబ్బామణి, వెంకట సత్యరవిశ్రీ, అల్లుడు నాగేశ్వరరావు, మనవలు, మనవరాళ్లు సుధీర్, వెంకట శ్రీరామ్మూర్తి, శ్రీరామ్, సూర్యప్రకాష్, శాంతి, సృజన, జవహర్ ఇతర కుటుంబ సభ్యులు కూడా ఆయన పట్ల అత్యంత ప్రేమ, వాత్సల్యం ప్రదర్శించారు. చివరి దశలో ఆయనకు వారందించిన సహకారం మరువలేనిది. ఆయన ప్రాణాన్ని కాపాడటానికి వారు చూపిన శ్రద్ధ, పడిన తాపత్రయం (కుటుంబ-మానవ సంబంధాలు, విలువలు క్షీణిస్తున్న నేపథ్యంలో) చెప్పుకోదగినవి. ఓపిక, శక్తి లేకపోయినా వాలమర్రులో త్వరలో జరిగే జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ఉద్దరాజు రామం విగ్రహావిష్కరణకు తన కుమారుడు రవీంద్రనాథ్ సాయంతో ఎలాగైనా వస్తానని రామం కుమారుడు బాపిరాజుతో ఇటీవల కాలంలో చెప్పిన మాటలు ఆయన చైతన్యానికి నిదర్శనంగా నిలుస్తాయి. శ్రీరామ్మూర్తి ఆచరణవాది, అందరికీ మార్గదర్శకులు, ధన్యజీవి. ఆదర్శమూర్తి శ్రీరామ్మూర్తికి ఘన నివాళులు. మచ్చలేని ఆయన జీవితాన్ని అందరం ఆదర్శంగా తీసుకోవాలి.

- బి.బలరాం,
సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి

అలుపెరగని పోరాట యోధుడు శ్రీరామమూర్తి

ప్రజాశక్తి - యలమంచిలి


వలవల శ్రీరామ్మూర్తి అలుపెరగని పోరాట యోధుడని, ఆయన జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఆయనతో కలిసి సుదీర్ఘకాలం పనిచేసిన ఉద్యమ సహచరుడు, చించినాడ గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కేతా సూర్యారావు అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ చిన్నతనం నుంచి వామపక్ష భావాలు కలిగిన శ్రీరామ్మూర్తి 25 సంవత్సరాలపాటు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేశారని తెలిపారు. తదనంతరం కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితులై ఉపాధ్యాయ ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించి, 1984 సంవత్సరంలో పూర్తికాలం సిపిఎం కార్యకర్తగా బాధ్యతలు చేపట్టారని, సిపిఎం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, నరసాపురం డివిజన్ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పాటు సమాజంలో దోపిడీ లేని సమాజం కోసం అనేక కార్మిక, కర్షక రైతు ప్రజా సమస్యలపై ఎంతో పట్టుదలగా పనిచేశారన్నారు. యలమంచిలి మండల పరిసర ప్రాంతాల్లో వరి, కొబ్బరి పంటలు, తమలపాకు సాగు, ఆక్వా రైతు సమస్యలపై రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు గిట్టుబాటు ధర కోసం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో రైతులకు నష్టపరిహారం ఇప్పించే విధంగా అనేక పోరాటాలు చేస్తూ రైతులందరినీ ఏకథాటిపైకి తీసుకురావడానికి ఆయన ఎంతో శ్రమించారని తెలిపారు.

సహచర ఉద్యమ నేత కేతా సూర్యారావు

ముఖ్యంగా గోదావరి పక్కనే ఉన్న యలమంచిలి మండల వ్యాప్తంగా సాగునీటికి రైతులు పడుతున్న కష్టాలను చూసిన శ్రీరామ్మూర్తి దొంగరావిపాలెం వద్ద ఎత్తిపోతల పథకం ఏర్పాటు కోసం ఆయా ప్రభుత్వాలపై ఎంతో ఒత్తిడి తెచ్చారని, అకుంఠిత దీక్షతో ఆయన రైతు సంఘం ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా ఆయా ప్రభుత్వాలు ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయడం ద్వారా ఆచంట, పోడూరు, పెనుగొండ, యలమంచిలి మండలాల్లో వేలాది ఎకరాల పంట పొలాలకు ఎంతో ప్రయోజనం చేకూరిందని తెలిపారు. వలవల శ్రీరామ్మూర్తి అంటే తెలియని వారు ఈ ప్రాంతంలో ఉండరంటే అతిశయోక్తి కాదన్నారు. ఆయన మరణించినా సమాజానికి ఉపయోగపడాలనే సదుద్దేశంతో తన కళ్లను నిడదవోలులోని ఒక ఆసుపత్రికి, తన దేహాన్ని ఏలూరులోని ఆశ్రం ఆసుపత్రికి దానం చేసి భావితరాల వారికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అటువంటి నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన మహా కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరనిలోటని తెలిపారు. ఆయన స్ఫూర్తితో ఇప్పటితరం ముందుకు సాగుతూ శ్రీరామ్మూర్తి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.



అవయవ దానంతో ఆయువు పోద్దాం!



రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది తీవ్రంగా గాయపడుతూ ఉంటారు. కొందరు మెదడు బాగా దెబ్బ తిని, పూర్తిగా స్పృహ కోల్పోయి, తిరిగి కోలుకోలేని స్థితిలోకి వెళ్లిపోతుంటారు. ఇలాంటి వారిలో గుండె, కాలేయం, కిడ్నీల వంటి అవయవాలు పని చేస్తుంటాయి కానీ వీటన్నింటినీ నడిపించే కీలక అవయవమైన మెదడు మాత్రం పనిచేయదు. దీనినే బ్రెయిన్ డెడ్ అంటారు. పక్షవాతం వంటి మెదడు సమస్యల బారినపడ్డవారిలోనూ ఇలాంటి స్థితి తలెత్తవచ్చు. ఈ దశలో ఉన్నవారి అవయవాలను సేకరించి, అవసరమైనవారికి అమర్చవచ్చు.

మరణించిన తరువాత కూడా జీవించగలిగే దానమే అవయవ దానం. 1954లో విజయవంతమైన మొదటి అవయవ మార్పిడిని పురస్కరించుకుని అవయవ దాన ప్రాధాన్యతను గురించి అవగాహన కల్పించడానికి ప్రపంచ అవయవ దాన దినోత్సవం ప్రారంభించబడింది. అవయవ దానం, అవయవ మార్పిడి ఆవశ్యకతను ప్రజలందరికీ తెలియపరిచే విధంగా ఆగస్టు 13న ప్రపంచంలోని అనేక దేశాలు ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. మన దేశం మాత్రం ఆగస్టు 3న అవయవ దాన కార్యక్రమాన్ని జరుపుకుంటుంది. భారతదేశంలో 1994 ఆగస్టు 3న విజయవంతంగా జరిగిన మొట్టమొదటి గుండె మార్పిడి శస్త్ర చికిత్స గుర్తుగా ఆగస్ట్ 3వ తేదీని జాతీయ అవయవ దాన దినోత్సవంగా మన దేశంలో జరుపుకుంటున్నాం. ఈ సంచలనాత్మక శస్త్రచికిత్సలో బ్రెయిన్ డెడ్ వ్యక్తి కుటుంబం దానం చేసిన గుండె మరొక వ్యక్తి జీవితాన్ని కాపాడింది. ఈ తేదీ భారతదేశ అవయవ మార్పిడి ప్రయాణంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుంది.

అవయవ దాన ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయడం, అవయవ దానం చేయడంపై ప్రజల్లో ఉన్న సందేహాలను తొలగించి అవయవ దానాన్ని మరింత ప్రోత్సహించడం, అవయవ దాతలకు కృతజ్ఞతలు చెప్పడమన్నది ఈ సందర్భం ముఖ్య ఉద్దేశ్యం.

అవయవ దానం అనేది ప్రాణాలను రక్షించే ప్రక్రియ. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం భారత దేశంలో దాదాపుగా మూడు లక్షల మంది అవయవ మార్పిడి కోసం ఎదురు చూస్తున్నారు. అవయవాల అందుబాటు, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా లేదు. ఫలితంగా ప్రతి రోజు 20 మంది రోగులు అవయవ మార్పిడి కోసం ఎదురు చూస్తూ మరణిస్తున్నారు.

మన దేశంలో 2013లో 4990 మందికి అవయవ మార్పిడి జరగ్గా, 2022లో ఈ సంఖ్య 15,561కి పెరిగింది. ఈ పదేళ్లలో అవయవ దానం రేటు నాలుగు రెట్లు పెరిగింది. అంచనాల ప్రకారం దేశంలో కోటి మందికి గాను 0.65 అవయవ దానాలు మాత్రమే జరుగుతున్నాయి. అత్యధిక జనాభా ఉన్న దేశాల జాబితాలో భారత్ రెండవ స్థానంలో ఉన్నప్పటికీ మన దేశంలో కేవలం 0.1 శాతం మంది మాత్రమే అవయవ దానం చేయడానికి నమోదు చేసుకున్నారు.

అవయవ దాతల సంఖ్య కూడా అవసరాలకు తగినంత లేదు. అవయవ దాతల సంఖ్య మరింతగా పెరగాల్సి ఉంది. అవయవ దానంపై లేనిపోని అపోహలు, మతపరమైన నమ్మకాలు, ఆచారాల వంటి వాటి కారణంగా చాలా మంది అవయవ దానానికి ముందుకు రావడం లేదు.

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 2019 లెక్కల ప్రకారం, సంవత్సరానికి 1.5 నుండి రెండు లక్షల మందికి కిడ్నీ మార్పిడి అవసరం అవుతుంది. కానీ దాదాపు 8,000 మంది మాత్రమే అందుకోగలుగుతున్నారు. అంటే నాలుగు శాతం మంది ప్రజలు మాత్రమే దీనిని పొందుతారు. అదే విధంగా ప్రతి సంవత్సరం 80,000 మంది రోగులకు కాలేయ మార్పిడి అవసరమవుతుంది. కేవలం 1,800 మంది మాత్రమే పొందగలుగు తున్నారు. సంవత్సరానికి సుమారు లక్ష మంది రోగులకు కంటి మార్పిడి అవసరమవుతుంది. అయితే సగం కంటే తక్కువ మంది మాత్రమే దీనిని పొందగలుగుతున్నారు. గుండె మార్పిడి చేయాల్సిన 10,000 మందిలో కేవలం 200 మంది మాత్రమే చేయించుకో గలుగుతున్నారు.

అవయవ దానం చేస్తున్న వారిలో మహిళల సంఖ్యే ఎక్కువగా ఉంటోంది. ఇచ్చేవారిలో 80 శాతం ఆడవారు ఉంటున్నారు. తీసుకునేవారిలో 80 శాతం మగవాళ్లు కాగా, 15 శాతం మాత్రమే మహిళలు ఉంటున్నారు. ఇంటి పెద్దకు ఏం కాకూడదని భార్య..కొడుకు బతకాలని తల్లి..అన్న బాగుండాలని చెల్లి...ఇలా అయినవాళ్లను కాపాడుకునేందుకు మహిళలు ముందుకు వస్తున్నారు. మరోవైపు మగవారి నుంచి అవయవాలను తీసుకునేందుకు ఆడవాళ్లు ఒప్పుకోవడంలేదు. కుటుంబ భారం మోసేవాళ్లు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో మహిళలు ఉండడమే ఇందుకు కారణం.

మరణించిన ఒక అవయవ దాత కళ్ళు, మూత్రపిండాలు, గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, పాంక్రియాస్, పేగులు, చర్మాలను అంటే ఎనిమిది అవయవాలను దానం చేయవచ్చు. జీవించి ఉన్న వ్యక్తి మూత్రపిండం, కాలేయం నుంచి కొద్ది భాగాన్ని మాత్రమే దానం చేయవచ్చు. నేత్ర దానం చేయడం వల్ల ఇద్దరికి చూపు వస్తుంది. అలాగే మరణించిన వ్యక్తి చేసే అవయవ దానం ద్వారా 8 మందికి కొత్త జీవితాలను ప్రసాదించవచ్చు.

ప్రపంచ వ్యాప్తంగా మార్పిడి చేయబడిన అవయవాల స్థానంలో కిడ్నీ మొదటి స్థానంలో ఉండగా తరువాతి స్థానంలో కాలేయం ఆ తరువాత స్థానంలో గుండె ఉన్నాయి. అవయవ దాత శరీరం నుంచి గుండెను తీసిన తర్వాత దాన్ని 4 గంటల్లోగా అవసరమైన వారికి అమర్చాలి. ఊపిరితిత్తులు కూడా అంతే. అదే మూత్రపిండాలను శరీరం నుంచి వేరు చేసిన 30 గంటల్లోగా మార్పిడి చేయొచ్చు. కాలేయం, పాంక్రియాస్ 12 గంటల్లోగా మార్పిడి చేయాలి

అవయవ దానం చేసిన వారి త్యాగాన్ని గౌరవిస్తూ వారి అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించ నున్నట్టు తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అవయవదానానికి సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేశారు. ఇది చాలా మంచి ఆలోచన. అవయవ, దేహ దానాన్ని ప్రచారం చేయడంలో దీని పాత్ర చెప్పుకోదగ్గది. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు, అతని గుండె పని చేయడం మానేస్తుంది. ఇతర భాగాలు పనికి రాకుండా పోతాయి. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి మాత్రమే అవయవాలు తొలగించవచ్చు. రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది తీవ్రంగా గాయపడుతూ ఉంటారు. కొందరు మెదడు బాగా దెబ్బ తిని, పూర్తిగా స్పృహ కోల్పోయి, తిరిగి కోలుకోలేని స్థితిలోకి వెళ్లిపోతుంటారు. ఇలాంటి వారిలో గుండె, కాలేయం, కిడ్నీల వంటి అవయవాలు పని చేస్తుంటాయి కానీ వీటన్నింటినీ నడిపించే కీలక అవయవమైన మెదడు మాత్రం పనిచేయదు. దీనినే బ్రెయిన్ డెడ్ అంటారు. పక్షవాతం వంటి మెదడు సమస్యల బారినపడ్డ వారిలోనూ ఇలాంటి స్థితి తలెత్తవచ్చు. ఈ దశలో ఉన్నవారి అవయవాలను సేకరించి, అవసరమైనవారికి అమర్చవచ్చు.

భారతదేశంలో అవయవ దానం విషయంలో కుటుంబం పాత్ర చాలా ముఖ్యమైనది. అనేక పాశ్చాత్య దేశాలలో వయోజనుల అంగీకారాన్ని ప్రభుత్వం అమలు చేయగలదు. చనిపోయిన తర్వాత కూడా ప్రభుత్వం అమలు చేసే వీలుంటుంది. భారతదేశంలో కుటుంబానికి వదిలివేయబడుతుంది. దాత కార్డు ఉన్న వ్యక్తి బ్రెయిన్ డెడ్ అయిన సందర్భంలో అవయవాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ఆమోదించాల్సి ఉంటుంది.

మానవ అవయవాల మార్పిడి చట్టం ప్రకారం బ్రెయిన్ డెడ్ అయిన కుటుంబ సభ్యుల అవయవాలను దానం చేసేందుకు తల్లిదండ్రులు, సోదరులు, జీవిత భాగస్వామి లాంటి వారి అనుమతి తప్పనిసరి. దేహ, అవయవ దానాన్ని నిర్ణయించుకున్న దాత తన కుటుంబ సభ్యులను ఒప్పించుకోవడం కూడా దాత బాధ్యతే. లేనిపక్షంలో దేహ, అవయవ దాన నిర్ణయం ఆచరణ ప్రశ్నార్థకమే. చనిపోయిన తర్వాత అవయవ దానం చేస్తే శరీరాన్ని ముక్కలు ముక్కలుగా కోసేస్తారని చాలామందిలో ఉన్న అభిప్రాయం. ఇది వాస్తవం కాదు. అవయవదానం చేసినప్పటికీ, పనికి వచ్చే అవయవాలను తొలగించి, అవసరంలో ఉన్నవారకి అమర్చిన తర్వాత దాత శరీరాన్ని వైద్యులు గౌరవంగా చూస్తారు. తగిన రీతిలో అంత్యక్రియలు నిర్వహించడానికి వీలుగా దానిని సిద్ధంచేసి, దాత బంధువులకు అప్పగిస్తారు.

అవయవ దానానికి వయసుతో నిమిత్తం లేదు. ఏ వయసులో ఉన్నవారైనా అవయవ దానం చేయవచ్చు. ఇప్పటి వరకు ఉన్న రికార్డుల ప్రకారం 93 ఏళ్ల అమెరికన్ పౌరుడు మరణానంతరం అవయవదానం చేశాడు. సజీవ అవయవ దానానికి 18 ఏళ్లు నిండి ఉండాలి. 18 సంవత్సరాల లోపు వారు అవయవ దానం చేయదలిస్తే తప్పక కుటుంబ సభ్యుల అనుమతి అవసరం.

అవయవ దానంతోపాటు శరీర దానం కూడా చాలా ముఖ్యమైనది. శరీర నిర్మాణ శాస్త్రం, శరీర నిర్మాణం, అది ఎలా పని చేస్తుందనే అధ్యయనం గురించి విద్యార్థులకు బోధించడానికి మృత దేహాలను ఉపయోగిస్తారు. ప్రాణాలను రక్షించే శస్త్ర చికిత్సా విధానాలను అభివృద్ధి చేయడంలో పరిశోధనా వైద్యులు కూడా శవాలను ఉపయోగిస్తారు. స్వచ్ఛంద దేహ దానాల ద్వారా, అలాగే క్లెయిమ్ చేయని మృత దేహాలను పోలీసుల నుండి స్వీకరిస్తారు. ఈ దేహ దానాలు వైద్య విద్యార్థులకు ఎంతో అవసరం.

జ్యూరిస్ట్ లీలా సేథ్, సిపియం నాయకుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతి బసు మొదలుకొని ఇటీవల మరణించిన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య, లోక్‌సభ స్పీకర్ సోమనాథ్ ఛటర్జీ లాంటి అనేకమంది ప్రముఖులు వైద్య పరిశోధనల కోసం తమ శరీరాన్ని దానం చేశారు. శరీర దానం చేయదలిచినప్పుడు మృతదేహాన్ని వీలైనంత త్వరగా డిపార్ట్‌మెంట్‌కు పంపాలి. మరణం జరిగిన 6-8 గంటల లోపు శరీరం అనాటమీ డిపార్ట్‌మెంట్‌కు చేరుకోవాలి. ఎందుకంటే చనిపోయిన వెంటనే శరీరంలో కుళ్ళిపోయే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆలస్యమైతే మృతదేహాన్ని ఫ్రీజర్ బాక్స్‌లో భద్రపరచాలి. దేహ సమర్పణకు కొన్ని పరిమితులు ఉన్నాయి. కోవిడ్-19, ఎయిడ్స్, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, క్షయ వ్యాధి వున్నా, శరీరం బాగా కుళ్లిపోయినా, మరణించిన వారి తదుపరి బంధువుల నుండి అభ్యంతరం లాంటివి ఉన్నా దేహ సమర్పణకు వీలుపడదు.

రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చు. బ్రెయిన్ డెడ్ అయినప్పుడు 'అవయవ దానం'తో అభాగ్యులను ఆదుకోవచ్చు. మరణించిన పిదప నేత్ర దానంతో అంధులకు చూపునివ్వవచ్చు. దేహ దానంతో వైద్య విద్యార్థుల జ్ఞాన సముపార్జనకు సహకరించవచ్చు.

నష్టాల్లో కొబ్బరి రైతులు

ఒకప్పుడు గోదావరి జిల్లాల్లో 'కొబ్బరి చెట్టు కొడుకు కన్నా మిన్న' అని పెద్దలు అంటూ ఉండేవారు. కొడుకులు చూసినా.. చూడకపోయినా ఇంటి వద్ద పది కొబ్బరి చెట్లు ఉంటే బతికేయవచ్చు అనే నమ్మకంతో గోదావరి ప్రజలు ఉండేవారు. అలాంటి వైభవం ఉన్న కొబ్బరి పంటను నమ్ముకున్న కొబ్బరి రైతులు నేడు నష్టాల్లో ఉన్నారు. ప్రపంచ కొబ్బరి ఉత్పత్తిలో భారతదేశం 3వ స్థానంలో ఉంది. మనదేశంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక తర్వాత ఆంధ్రప్రదేశ్ 4వ స్థానంలో ఉంది. రాష్ట్రంలో దాదాపు మూడు లక్షల 50 వేల ఎకరాల వరకు కొబ్బరి విస్తీర్ణం ఉంది. ప్రధానంగా సముద్ర తీరంలో ఉన్న కోనసీమ, ఉద్దానం ప్రాంతాల్లో అధిక విస్తీర్ణంలో ఉన్నా మెట్ట భూముల్లో కూడా కొబ్బరి విస్తీర్ణం అధికంగానే ఉంది. జాతీయ కోకోనట్ బోర్డు లెక్కల ప్రకారం రాష్ట్రం విస్తీర్ణంలో నాలుగో స్థానంలో ఉన్నా ఉత్పాదకతలో మొదటి స్థానం లో ఉంది. గత అనేక సంవత్సరాలుగా ఎర్ర నల్లి, తెల్ల దోమ వంటి తెగుళ్ళు ఆశించడంతో కొబ్బరి దిగుబడి బాగా తగ్గింది. మరోవైపు మార్కెట్‌లో ధరలు హెచ్చుతగ్గులుగా ఉండడం వల్ల కూడా కొబ్బరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కరోనా కాలం నుంచి కొబ్బరి రైతులు నష్టాలనే చవిచూస్తున్నారు. ఎకరా కొబ్బరి సాగుకు సంవత్సరానికి రూ.40 వేలకు పైగా పెట్టుబడి ఖర్చులు అవుతున్నాయి. ఎరువులు, పురుగుమందుల ధరలు పెరిగిపోవడంతో పంట ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోయాయి. చెట్టు నుంచి కొబ్బరికాయలు కోసి గుట్టలుగా



వేయడానికి ఒక్కో కాయకు రూ.3లు ఖర్చవుతుంది. అయితే వ్యాపారులు ఎండు కొబ్బరికాయకు రూ.6లకు మించి ధర ఇవ్వడం లేదు. 100 కొబ్బరికాయలు కొనుగోలు చేస్తే రైతు నుంచి అదనంగా పది కొబ్బరికాయలు వ్యాపారులు తీసుకుంటున్నారు. కొబ్బరి రైతుకు కోత ఖర్చులు కూడా రాని పరిస్థితి ఉంది. వ్యాపారులు కొబ్బరి తోటల్లో పంట కొనుగోలు సందర్భంగా ఒక్కో కొబ్బరి చెట్టుకు గతంలో వెయ్యి రూపాయల వరకు ధర ఇచ్చేవారు. ఈ సంవత్సరం ఒక్కో కొబ్బరి చెట్టుకు రూ.550 నుండి రూ.700 వరకు ధర ఇస్తున్నారు. ఎకరా కొబ్బరి తోటలో 60 చెట్లు ఉండడంతో గతంలో ఎకరాకు రూ.60 వేలు ఆదాయం వచ్చేది. కొబ్బరి అంతర పంటగా కోకో ఇతర పంటలు సాగు చేయడంతో మరో రూ.30 నుండి 40 వేలు ఆదాయం వచ్చేది. నేడు ఆ పరిస్థితి లేదు. కష్టపడి రైతు నాణ్యమైన పంట పండించినా కొనుగోలు చేసే పరిస్థితి లేదు. నష్టాలకు కొబ్బరికాయలు అమ్ముకోలేక తోటలో నిల్వబెడితే వర్షాలకు తడిచి మొలకలు వచ్చేస్తున్నాయి.

కొబ్బరి రైతుల గోడును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. "అమ్మబోతే అడవి కొనబోతే కొరివి" అన్న చందంగా కొబ్బరి రైతుల పరిస్థితి తయారైంది. మార్కెట్‌లో వినియోగదారులు మాత్రం ఒక్కో కొబ్బరికాయను రూ.20 నుండి రూ.25లకు కొనుగోలు చేస్తున్నారు. కొబ్బరి మార్కెట్ ప్రయివేట్ వ్యాపారుల ఇష్టారాజ్యంగా తయారైంది. మార్కెట్ మాయాజాలంతో కొబ్బరి రైతులు నలిగిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు కొబ్బరికాయలు ..7లో



ఉద్యమాల ముద్దుబిడ్డకు

విప్లవ జోహార్లు...

ఉద్యమాల రథసారథి ఆదర్శ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ "వలవల శ్రీరామమూర్తి గారికి" విప్లవ జోహార్లు అర్పిస్తూ...

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి
జననం: 03-06-1935 మరణం: 17-08-2024

పొత్తూరి జ్యోతి నరసింహరాజు
మాజీ సర్పంచ్
కలగంపూడి, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా



అమృతమూర్తికి అశ్రునివాళి

సమాజంలో పాతుకుపోయిన అశాస్త్రీయ అంశాలపై శాస్త్రీయ విశ్లేషణ ద్వారా నిర్వహించే కార్యక్రమాలలో తనవంతు పాత్రద్వారా సమాజాన్ని ఉత్తేజిత పరిచినారు భౌతికంగా వారు లేని లోటు పూడ్చలేనిది...

జన విజ్ఞాన వేదిక
పశ్చిమగోదావరిజిల్లా

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి గారు
జననం: 03-06-1935
మరణం: 17-08-2024

	డా॥కె.ఎస్.పి.యస్. వర్మ గౌరవాధ్యక్షులు, పాలకొల్లు	పి.జి.కె. గోఖలే గౌరవ సలహాదారులు
	చింతపల్లి ప్రసాదరావు అధ్యక్షులు	ఆర్. సత్యనారాయణ ఉపాధ్యక్షులు
కె.వి. రాయపరాజు ఉపాధ్యక్షులు	టి. వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు	జె. రామలక్ష్మణరావు ఉపాధ్యక్షులు
మల్లుల శ్రీనివాస్ కోశాధికారి	వై. ధర్మారావు సీనియర్ నాయకులు	ఎమ్. జయబాబు జె.వి.వి. సీనియర్ నాయకులు



అమృతమూర్తికి విప్లవ జోహార్లు...

ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి ప్రజల కష్టాలు చూసి ఉద్యోగాన్ని వదిలిపెట్టి సిపియం జెండా చేతపట్టి పోరుబాట పట్టి రైతు, కూలి, కార్మిక, యువజన, మహిళ, విద్యార్థి రంగాలలో ప్రజా పోరాటాలు చేసి, మధ్యతరగతి ఉద్యోగ రంగంలో ఎందరో కార్యకర్తలను తయారుచేసి ఉద్యమాలను ఎరుపెక్కించి ఆదర్శాలను ఆచరణలో పెట్టి విలువలతో చివరిశ్వాస వరకు జీవించి నేత్రాలు, దేహం దానం చేసిన ఆదర్శమూర్తికి అశ్రునివాళి...

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి గారు
జననం: 03-06-1935 మరణం: 17-08-2024

యర్రా కృష్ణారావు అజయ్‌కుమార్ ఫ్యామిలీ	కె.వి. సీతారామ్ విజయలక్ష్మి	తొట్టెంపూడి కోటేశ్వరరావు శ్రీశ్రీదేవి ఫైనాన్స్
జి.యస్. మూర్తి శ్రీశ్రీదేవి ఫైనాన్స్	అంగర నరసింహారావు భాగ్యశ్రీ ఫైనాన్స్	బొల్ల వెంకటలక్ష్మి ఆపోక్కె ప్రాభిక్స్, పాలకొల్లు
బోణం కృష్ణమూర్తి రిటైర్డ్ టీచర్, బూరుగుపల్లి	దేవళ్ళ నాగమల్లేశ్వరరావు వరలక్ష్మి (రాణి) రిటైర్డ్ టీచర్, పాలకొల్లు	బి.ఈ. తిరుమలరాజు సీనియర్ జర్నలిస్ట్, పాలకొల్లు
గొట్టుముక్కల సుబ్బరాజు నేరేడుమిల్లి	కొమాళ్ళపల్లి వెంకటేశ్వరరావు రిటైర్డ్ టీచర్, ఇలపకుర్రు	చంద్రమౌళి వెంకటశాస్త్రి రిటైర్డ్ టీచర్, ఇలపకుర్రు
ఈజిపల్లి వీరరాఘవులు రిటైర్డ్ టీచర్, మేడపాడు	చింతపల్లి కృష్ణమోహన్ యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్షులు మొగల్తూరు	చింతలపూడి శ్రీనివాస్ యుటిఎఫ్ మండలశాఖ ప్రధాన కార్యదర్శి మొగల్తూరు



సాబ్జీ ఎంఎల్‌సిగా ఎన్నికైన సందర్భంగా మెమెంటో అందుకుంటున్న వలవల



పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, నేతలతో శ్రీరామ్మూర్తి



ఉపాధ్యాయ సంఘ జెండాను ఆవిష్కరిస్తున్న వలవల శ్రీరామ్మూర్తి

సుఖం కానీ, దుఃఖం గానీ ఒంటరిగా అనుభవించజాలరు.
పంచుకునేవారు కావాలి. అందుకే కుటుంబం - సమాజం.
- డాక్టర్ దాసరథి రంగాచార్య
సాహితీవేత్త



శ్రద్ధాంజలి

రైతు సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన మా "వలవల శ్రీరామమూర్తి" మాస్టారు గారి మరణం తీరని లోటు వారి మృతికి చింతిస్తూ... నివాళులు...

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి
జననం: 03-06-1935 మరణం: 17-08-2024

చవాకుల శ్రీనివాస్ (CEO)
నార్నిమెరక సొసైటీ
యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా



కమ్యూనిస్టు యోధునికి విప్లవ జోహార్లు

తాను ఎంచుకున్న ప్రజా ఉద్యమాల కోసం ఉపాధ్యాయ వృత్తిని సైతం పక్కనపెట్టి చివరి రక్తపుబొట్టు వరకు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన కమ్యునిస్టు యోదుడు కామ్రేడ్ "వలవల శ్రీరామమూర్తి" గారికి విప్లవ జోహార్లు తెలియజేస్తూ...

విప్పర్తివారిపేట, చించినాడ

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి
జననం: 03-06-1935
మరణం: 17-08-2024

మురాల జైసింగ్	విప్పర్తి అవినాష్ (నన్ని)
మురాల రాజేష్	తాడి ఉదయ్‌కుమార్
విప్పర్తి రమేష్	చింతా చంద్రశేఖర్

శ్రీరామమూర్తి ఉద్యమ ప్రస్థానం



శ్రీరామ్మూర్తి, ఎంఎల్‌సి వెంకటేశ్వర్లు పరస్పర సెల్యూట్



శ్రీరామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు



శ్రీరామ్మూర్తి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం, ప్రజా సంఘాల నేతలు



శ్రీరామ్మూర్తి అంతిమయాత్రలో నేతలు, ప్రముఖులు



శ్రీరామ్మూర్తి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి, నేతలు



ఎర్రజెండా ముద్దుబిడ్డకు **విప్లవ జోహార్లు...**

నిరంతరం ప్రజా సమస్య పరిష్కారం కోసం నిస్వార్ధంగా నీతి నిజాయితీలో తన చివరి రక్తపుబొట్టు వరకు అలుపెరుగని పోరాటం చేసిన కామ్రేడ్ "వలవల శ్రీరామమూర్తి గారికి" విప్లవ జోహార్లు

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి
జననం: 03-06-1935
మరణం: 17-08-2024

అంతర్వేది పద్మనాభకుమార్ (PMP)
S\o బుల్లెయ్య
గుంపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా



ఎర్రజెండా ముద్దుబిడ్డకు **అరుణాంజలి**

ప్రజా ఉద్యమాలకు పునరంజితమై తన జీవితాన్ని త్యాగం చేసిన మహా కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ "వలవల శ్రీరామమూర్తి గారికి" అరుణాంజలి

అరుంధతీపేట, చించినాడ

ముమ్మిడివరపు ఆంజనేయులు	శెట్టిమి భాస్కరరావు, నాగమణి
గోగినేని తిరుపతి	తెన్నేటి వెంకటేశ్వరరావు
తెన్నేటి శివాజీ	పల్లేరు వెంకటస్వామి
తెన్నేటి స్టాలిన్	

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి
జననం: 03-06-1935
మరణం: 17-08-2024



శ్రద్ధాంజలి

ప్రతి ఒక్కరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తూ.. చక్కటి చిరునవ్వుతో అందరి యోగక్షేమాలను వాకాబు చేస్తూ... కష్టాలలో ఉన్న ఎందరికో సహాయ సహకారాలు అందిస్తూ... తన జీవితాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేసి చివరి రక్తపు బొట్టు వరకు ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేసి చెరగని ముద్ర వేసిన మా కుటుంబ పెద్దదిక్కు కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి గార్కి నివాళులర్పిస్తూ...

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి
జననం: 03-06-1935
మరణం: 17-8-2024

కుటుంబ సభ్యులు, నార్నిమెరక

వలవల లక్ష్మీసత్యనారాయణ సర్పంచ్, నార్నిమెరక. యలమంచిలి మండలం.	వలవల విష్ణు బాలాజీ వెంకటేశ్వరీ వెటర్నరీ గోపాలమిత్ర, నార్నిమెరక
వలవల ధర్మారావు - శ్రీదేవి స్వాల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏరియా సేల్స్ మేనేజర్	వలవల హర్ష వర్ధన్ సాయి సంజనా లక్ష్మి
వలవల సత్యసాయి మణికంఠ	శిరిగినీడి రామాంజనేయులు - వరలక్ష్మి రిషిత, శ్రీజ



ఎర్రజెండా ముద్దుబిడ్డకు

విప్లవ జోహార్లు...

అలుపెరుగని పోరాట యోధుడు ప్రజా ఉద్యమాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శ కమ్యూనిస్టు నేతకు విప్లవ జోహార్లు

పెదపేట, చించినాడ

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి
జననం: 03-06-1935
మరణం: 17-08-2024

కానేటి బాలరాజు	
గొల్ల ఏడుకొండలు శ్రీనివాస్	జిల్లెళ్ళ ప్రశాంతి శేఖర్‌బాబు
నేలపాటి లూథర్‌బాబు	గంటా ఏసు
కోరం వెంకటేశ్వరరావు	దుండి నాగేశ్వరరావు

ఉద్యమాల రథసారథికి జోహార్లు



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించిన నిస్వార్ధ ప్రజా సేవకుడు వలవల శ్రీరామమూర్తి మాస్టారు గారి మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటు వారి మృతికి నివాళులర్పిస్తూ...

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి
జననం: 03-06-1935 మరణం: 17-08-2024

దేవ సుధాకర్
రిటైర్డ్ టీచర్, చించినాడ

సరిపల్లి జయప్రభ యుటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి,	గుమ్మాపు ప్రభాకరరావు టీచర్, చించినాడ	గంటా సురేష్ టీచర్, చించినాడ
ఈదా సంపతరావు రిటైర్డ్ టీచర్, చించినాడ	గంటా హెప్సిరాణి టీచర్, చించినాడ	గుమ్మాపు అన్నపూర్ణ టీచర్, చించినాడ
కేతా శ్రీనివాసు టీచర్, చించినాడ	యాండ్ర సత్యనారాయణ డ్రిల్ మాస్టార్, చించినాడ	ఎ.పి.పి. కుమార్ టీచర్, చించినాడ



శ్రద్ధాంజలి

తాను నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఉపాధ్యాయ వృత్తిని సైతం స్వచ్ఛందంగా వదులుకొని ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక కర్షకుల సమస్యల పరిష్కారం కోసం తన జీవిత చివరి క్షణం వరకు అలుపెరగని పోరాటం చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మా కుటుంబ పెద్దదిక్కు కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి గారు మా నుండి దూరమైనందుకు బాధాతప్త హృదయాలతో నివాళులర్పిస్తున్నాం...

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి
జననం: 03-06-1935
మరణం: 17-8-2024

కుటుంబ సభ్యులు
నార్నిమెరక

వలవల రామకృష్ణ - రామలక్ష్మి నార్నిమెరక, యలమంచిలి మండలం.	వలవల సత్యధర్మారావు భారత్ సర్టిస్ అగ్రిటెక్ ఫీల్డ్ అసిస్టెంట్ జాబిల్లి
వలవల మోహిత్ రామ్‌కుమార్ తన్వి శ్రీవల్లీ	వలవల సత్యనారాయణ - కళ్యాణి ఉమామహేశ్వరి మ్యానికైండ్ అగ్రిటెక్ సీనియర్ టెరిటరీ మేనేజర్
వలవల గణేష్ వికాస్‌కృష్ణ పరమేష్ శ్రీసాయి	రాగిరెడ్డి సుబ్బరాజు వరలక్ష్మి
శ్రీకర్ - దర్శిక్	

కార్పొరేట్లను బహిష్కరిస్తేనే వ్యవసాయ పరిరక్షణ



ఈ 30 ఏళ్ల సరళీకరణ కాలంలో ప్రధానంగా గత దశాబ్దన్నర కాలంలో వ్యవసాయ రంగంలో వివిధ కార్పొరేట్ కంపెనీలు పాలక పార్టీల ద్వారా ఆధిపత్యానికి ఎలా ప్రయత్నిస్తున్నాయో చూస్తున్నాము. భూసమగ్ర సర్వే చట్టం, యాజమాన్య హక్కు చట్టం లాంటి చట్టాల ద్వారా కార్పొరేట్లు లక్షలాది ఎకరాల భూమిని స్వాధీనానికి ప్రయత్నం చేస్తున్నారు. పంటల బీమాలోనూ జొరబడి వేలాది కోట్ల రూపాయలు ఎలా దోచుకుంటున్నారో చూస్తున్నాం. బ్యాంకుల్లో పేద రైతులకు పంట రుణాలపై జీరో, పావలా వడ్డీలను పక్కనపెట్టి లక్షల కోట్ల రూపాయలు తీసుకున్న కార్పొరేట్లకు పాలకులు వడ్డీ రాయితీ లోన్లు, ట్యాక్సు తగ్గింపులు ఎలా చేస్తున్నారో చూస్తున్నాం. సంవత్సరానికి 15 లక్షల కోట్ల రూపాయల పైనున్న భారత పాల మార్కెట్లో స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలు జొరబడుతున్నాయి.

కొన్ని వేల సంవత్సరాల చరిత్ర ఉన్న భారత వ్యవసాయం ప్రపంచంలో ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ఆసియా వరకు స్వయం పోషక గ్రామీణ వ్యవస్థగా రూపుదిద్దుకుంది. ఈస్ట్ ఇండియా కంపెనీ రాకతో బ్రిటిష్ వాళ్లకు అవసరమైన పంటలు పండించే దారిలోకి దేశం వెళ్లిపోయింది. మన పంటల ప్రత్యేకతలను, మిగులును కోల్పోయింది. స్వాతంత్రం వచ్చిన మొదటి 40 సంవత్సరాల్లో కరువు కాటకాల నుంచి, ధాన్యం విదేశీ దిగుమతుల నుంచి బయటపడి స్వయంపోషకంగా అభివృద్ధి చేసుకున్నాం. 1990 నుంచి ప్రపంచీకరణ ఛాయలు భారత వ్యవసాయ రంగంపై పడ్డాయి.

ప్రపంచం మొత్తం భూమిలో భారతదేశ విస్తీర్ణం 2.3 శాతం మాత్రమే. ప్రస్తుత ప్రపంచ పంట విస్తీర్ణంలో 11 శాతం భూమి భారతదేశంలో పంట భూమిగా ఉంది. పశువుల పెంపకంలో భారతదేశం ప్రపంచంలో అతిపెద్దదిగా 30 శాతానికిపైగా వాటా కలిగి ఉంది. అభివృద్ధి చెందిన దేశాలు వస్తు ఉత్పత్తిలో అదనపు విలువను తోడు చేయడంలో కూడా 65 శాతం వాటా ఉన్నా, వ్యవసాయంలో 35 శాతం అదనపు విలువను మాత్రమే తోడు చేయగలుగుతున్నాయి. 1992లో భారతదేశ వ్యవసాయ సంబంధ రంగాల్లో తోడు చేసిన అదనపు విలువ 7.4 శాతం ఉండగా 2018-20 నాటికి 12.8 శాతానికి పెరిగింది. అదే కాలంలో అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల వాటా 36.4 శాతం నుంచి 14.3 శాతానికి తగ్గింది. వీటన్నిటికీ భిన్నంగా చైనా వ్యవసాయంలో అదనపు విలువను తోడు చేయడంలో 9.4 శాతం నుండి 30.7 శాతానికి చేరి మొదటి స్థానాన్ని సాధించింది. ఈ కాలంలో భారతదేశ ఎగుమతులు, దిగుమతుల్లో పెద్దగా పెరుగుదల లేదు. కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలు, చిరుధాన్యాలు వంటివి ఎగుమతి జరుగుతున్నా పప్పు ధాన్యాలు, నూనెల దిగుమతి తగ్గలేదు. ప్రపంచీకరణ క్రమంలో దేశ వ్యవసాయం నూతన ఒరవడితో అభివృద్ధి కాలేదని తెలుస్తోంది.

భారత వ్యవసాయంలో కార్పొరేట్ల చొరబాటు

ప్రపంచీకరణకు ముందు భారత వ్యవసాయంలో కుటుంబ వ్యవసాయంగా ఉండేది. అందులో ప్రయివేటు పాత్రతోపాటు కొంతలో కొంత ప్రభుత్వ పెట్టుబడి ఉండేది. ప్రపంచీకరణ బాగా ముందుకు వచ్చిన తర్వాత అంటే 2011-12ని బేస్ ఇయర్‌గా చేసుకొని చూస్తే భారత ఆర్థిక వ్యవస్థలో కార్పొరేట్ రంగం పాత్ర విశేషంగా పెరిగింది. దరిదాపుగా 50 శాతానికి మించింది. అయితే వ్యవసాయ రంగంలో నేరుగా వీరి పాత్ర ఇప్పటిదాకా చాలా పరిమితంగా ఉంది. కార్పొరేట్లకు ఈ రంగంలో వస్తురంగంతో పోల్చితే బహు ముఖ్యమైన అవకాశాలున్నాయి. భారత వ్యవసాయ రంగానికి అభివృద్ధి చెందిన దేశాల వ్యవసాయ రంగాల కన్నా ప్రాధాన్యత బాగా ఉంది. వ్యవసాయరంగానికి ఆర్థిక రంగంలో అన్ని విభాగాలతో సంబంధ బాంధవ్యాలు ఎక్కువ ఉంటాయని మనకు తెలుసు. అంటే కార్పొరేట్ శక్తులు చొరబడడానికి ఎక్కువ అవకాశాలున్నాయన్నమాట. వ్యవసాయ దిగుబడులు అనేక ఆర్థిక సంస్థల చేతిలోకి వెళ్లి అక్కడ నుండి జాతీయ, అంతర్జాతీయ, పెట్టుబడి నెట్‌వర్క్‌లోకి వెళతుంది. పంటలను పండించిన రైతులు దూరపువారుగాను, మాల్స్‌ను, మార్కెట్లను నడిపే కార్పొరేట్ కంపెనీలు అసలైన యజమానులుగాను పరిస్థితి మారింది. వ్యవసాయానికి సంబంధిత సాంకేతిక పరిజ్ఞానం, ఎరువులు, పురుగుమందులు, పంటల ధరలను కార్పొరేట్ కంపెనీలు నిర్ణయిస్తున్నాయి. వ్యవసాయానికి అవసరమైన వాటి అమ్మకాల్లోనూ, పంటలను తక్కువకు కొనడం ద్వారానూ రెండు వైపులా కార్పొరేట్లు అధికంగా ఆర్జిస్తున్నారు. పంటల రవాణా, నిల్వ తదితర ద్వారా 20 శాతం కంపెనీలు అదనంగా లాభాలు పొందుతున్నాయి. వ్యవసాయానికి అవసరమైన యంత్ర పరికరాలు, స్పేర్‌పార్టులు విదేశాల నుంచి వ్యవసాయేతర ఏజెన్సీల ద్వారా దిగుమతి జరుగుతోంది. కార్పొరేట్లకు ఇది లాభదాయకమైన వ్యాపారమైంది.

2019-21 కాలంలో పరిశీలిస్తే దేశానికి అవసరమైన ఎరువులను దేశంలో ప్రభుత్వ లేదా ప్రైవేటు కంపెనీల ఉత్పత్తి పెరగలేదు. అందువల్ల విదేశాల నుంచి దిగుమతి పెరిగింది. గత 20 ఏళ్లలో వ్యవసాయ అవసరాలు పెరిగినా, యూరియా 43.7 శాతం, డిఎపి 54.4 శాతం, కాంప్లెక్స్ 57.9 శాతం మాత్రమే మన దగ్గర తయారవుతోంది. మిగిలింది విదేశాల నుంచి కార్పొరేట్ కంపెనీలు దిగుమతి చేసుకుంటున్నాయి. యంత్ర పరికరాల్లో ట్రాక్టర్లు ప్రధానమైనవి, ప్రపంచంలో ట్రాక్టర్ ఉత్పత్తి కార్పొరేట్ కంపెనీల్లో నాలుగు ఇండియావి. అందులో ఉత్పత్తి చేస్తున్నవి మహీంద్రా మొదటి స్థానంలో ఉన్నది. హాలెండ్ వంటి విదేశీ కంపెనీలు కూడా కీలకమైన పాత్రనే పోషిస్తున్నాయి. ప్రపంచ విత్తన మార్కెట్లో 2012లో ఇండియా వాటా 4 శాతం కాగా 2019 నాటికి 6 శాతానికి పెరిగింది. మనదేశంలో నూతన వంగడాల అభివృద్ధికి మంచి వాతావరణం ఉండడం, ఈ వంగడాలు వాడడానికి మంచి డిమాండ్ ఉండడం గుర్తించిన ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలు బాగా పెట్టుబడులు పెడుతున్నాయి. 1988లో ప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన విధానం కూడా వీరికి అనుకూలంగా ఉంది. భారత దేశ, విదేశీ కార్పొరేట్ కంపెనీలు భారత రైతులకు అవసరమైన విత్తనాలు 67 శాతం వీరే తీరుస్తున్నారు. ముఖ్యమైన కార్పొరేట్ ఆగ్రో కెమికల్స్ స్వదేశీ విదేశీ కంపెనీలు రైతుల అవసరాల్లో 86 శాతం తీరుస్తున్నాయి. ఈ పురుగుమందుల ప్రాముఖ్యతపై పెద్దఎత్తున ఈ కంపెనీలు ప్రచారం చేస్తూ అత్యధిక లాభాలు గడిస్తూ రైతులను మరీ ముఖ్యంగా వాణిజ్య పంటలు పండిస్తున్న రైతుల మూలుగులు పీల్చుతున్నారు.

వ్యవసాయ ఉత్పత్తులను వ్యవసాయేతర కార్పొరేట్ కంపెనీలు 19వ శతాబ్దం మధ్యనుంచే ప్రాసెసింగ్, ఉత్పత్తి, మార్కెటింగ్ చేస్తున్నాయి. టీ, కాఫీ, పప్పు దినుసులు, ఆహార పదార్థాలు, చేపలు, మాంసం, అటవీ ఉత్పత్తులను బహుళ జాతి కంపెనీలైన టాటా, బజాజ్, గోద్రెజ్, హిందుస్థాన్, నెస్లే లాంటివి నిర్వహిస్తున్నాయి. ప్రపంచ ఫైనాన్స్ పెట్టుబడి సహకారంతో ప్రభుత్వ మద్దతుతో డిజిటల్ టెక్నాలజీతో వ్యవసాయ రంగంలో 1000 అగ్రిటెక్స్ స్టార్ట్ అప్ ఇండియాలో ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే 100 అలాంటివి 1.33 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో నడుస్తున్నాయని ప్రభుత్వం ప్రకటించింది.

ఈ 30 ఏళ్ల సరళీకరణ కాలంలో ప్రధానంగా గత దశాబ్దన్నర కాలంలో వ్యవసాయ రంగంలో వివిధ కార్పొరేట్ కంపెనీలు పాలక పార్టీల ద్వారా ఆధిపత్యానికి ఎలా ప్రయత్నిస్తున్నాయో చూస్తున్నాము. భూసమగ్ర సర్వే చట్టం, యాజమాన్య హక్కు చట్టం వంటి చట్టాల ద్వారా కార్పొరేట్లు లక్షలాది ఎకరాల భూమిని స్వాధీనానికి ప్రయత్నం చేస్తున్నారు. పంటల బీమాలోనూ జొరబడి వేలాది కోట్ల రూపాయలు ఎలా దోచుకుంటున్నారో చూస్తున్నాం. బ్యాంకుల్లో పేద రైతులకు పంట రుణాలపై జీరో, పావలా వడ్డీలను పక్కనపెట్టి లక్షల కోట్ల రూపాయలు తీసుకున్న కార్పొరేట్లకు పాలకులు వడ్డీ రాయితీ లోన్లు, ట్యాక్సు తగ్గింపులు ఎలా చేస్తున్నారో చూస్తున్నాం. సంవత్సరానికి 15 లక్షల కోట్ల రూపాయల పైనున్న భారత పాల మార్కెట్లో స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలు జొరబడుతున్నాయి.

రైతు రక్షణ వేదిక ప్రకటించినట్లుగా పెప్సీ కంపెనీ ఇండియాలో సంవత్సరానికి చేస్తున్న వ్యాపారం రూ.4.5 లక్షల కోట్లు దాటింది. ఇండియాలో 3 తినుబండారాల తయారీ ఫ్యాక్టరీలు, 38 కూల్ డ్రింక్స్ తయారు చేసే ఫ్యాక్టరీలున్నాయి. ఇక ఐటిసి కంపెనీ సామ్రాజ్యం గురించి చెప్పనవసరం లేదు. ఐదు లక్షల గ్రామాల్లో నెట్‌వర్క్ ఉందని గర్వంగా ప్రకటించింది.

వివిధ రంగాల కార్పొరేట్ కంపెనీలు రైతుల పంటలకు తాము ఇచ్చిందే భిక్షలా ఉంది. దేశం మొత్తంగా దానివల్ల రైతు కనీసంగా రెండున్నర లక్షల కోట్ల రూపాయలు సంవత్సరానికి నష్టపోతున్నారని వివిధ అధ్యయన సంస్థల అంచనా. పంటలు గిట్టుబాటు కాక రైతులు ఆత్మహత్యల పాలవుతున్నది దీని వల్లే. అయితే పాలక పార్టీలు కార్పొరేట్ కంపెనీలతో వ్యవసాయంతో పాటు అన్ని రంగాలు ముందుకు పోతున్నాయనే భ్రమను ప్రజలకు కల్పిస్తున్నారు. ఆఖరికి పార్టీల ఎన్నికల నిర్వహణకు కూడా ఈ కార్పొరేట్లపై ఆధారపడిన విషయం ఎలక్ట్రోరల్ బాండ్స్ రూపంలో బయటికి వచ్చిన నిజాలు చూస్తున్నాం. 2019లో బిజెపి ఎన్నికల మేనిఫెస్టో భారత వ్యవసాయంలోకి కార్పొరేట్లు 25 లక్షల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు తెస్తారని బహిరంగంగా ప్రకటించింది. మూడు వ్యవసాయ చట్టాలు తెగించి తెచ్చారు. రైతులు తమ త్యాగాలతో వాటిని ఎలా వెనక్కి కొట్టారో చూశాం. బిజెపి విధానాలతో వ్యవసాయం ద్వారా రైతులకు రెట్టింపు ఆదాయం రాలేదని ప్రజలకు అర్థమైంది. పాలేకర్ వ్యవసాయం ఫలప్రదం కాలేదు. 108 వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో లక్షమందికిపైగా శాస్త్రవేత్తలను దేశభక్తితో ఉత్తేజపర్చి నూతన వంగడాలను, కొత్త విధానాలను, ఉత్పత్తిని రెట్టింపు చేయలేకపోయారు.

బిజెపి రైతు అనుకూల విధానాలతో కాకుండా కార్పొరేట్ అనుకూల విధానాలతో వ్యవసాయాన్ని నడిపిద్దామని కృత నిశ్చయంతో ఉందని మోడీ వ్యవసాయ విధానాల ద్వారా అర్థమవుతున్నది. కార్పొరేట్ అనుకూల విధానాలతో వ్యవసాయం అంతా శ్రీలంక లాగా నాశనమైపోయేదాకా ఆగకుండా ఆ కార్పొరేట్ కంపెనీలను, వాటికి మద్దతు ఇచ్చిన వారిని ముందు బయటకు సాగనంపడం రైతులకు, దేశానికి శ్రేయస్కరం. దీనికోసం సాగే రైతాంగ పోరాటాల్లో కర్షకులు, కార్మికులు మరింత ఐక్యంగా ఉద్యమించాలి.

- వి.కృష్ణయ్య,
ఎపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు

బహుముఖ ప్రజ్ఞాశాలి.. శ్రీరామమూర్తి

తుదిశ్వాస విడిచే వరకూ ప్రజా ఉద్యమాలే ఊపిరి

ఉపాధ్యాయ ఉద్యమాల్లో చురుకైన పాత్ర..

మెరుగైన సమాజం కోసం సిపిఎం లో చేరిక..


ప్రజాశక్తి - పాలకొల్లు

శ్రీరామ్మూర్తి మాస్టర్‌గా ప్రజల్లో జీవించిన మంచి మనిషి. యలమంచిలి మండలం నార్నిమెరకలో వ్యవసాయ కుటుంబంలో ఆయన జన్మించారు. ప్రజా ఉద్యమాల నేతగా వెలుగొందారు. హాయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయునిగా జీవితం ప్రారంభించి ప్రయివేటుగా ఎస్ఎస్ఎల్‌సి చదివి సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయునిగా సుమారు 25 సంవత్సరాలు పనిచేసి 10 సంవత్సరాలు సర్వీసు మిగిలి ఉండగానే కమ్యూనిస్టు భావజాలానికి ప్రభావితులయ్యారు. 1984లో స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేసిన త్యాగజీవి. అమరజీవి ఎస్ఆర్ పోలిశెట్టి ప్రేరణతో 1960లో కమ్యూనిస్టు పార్టీ సభ్యులయ్యారు. ఉపాధ్యాయ సంఘం నిర్మాణంలో క్రియాశీలకంగా పనిచేశారు. ఉమ్మడి ఉపాధ్యాయ సంఘంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. పోలిశెట్టి, శ్రీరామ్మూర్తి, రామలక్ష్మి వలే ఉపాధ్యాయ ఉద్యమాన్ని నడిపించారు. దొడ్డిపట్ల సెంటర్ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పని చేశారు. ఉపాధ్యాయ ఉద్యమంలో మొగల్తూరు సమితికి ప్రత్యేక స్థానం ఉంది. ఆ సమితి కార్యదర్శి వర్గ సభ్యునిగా, ప్రధాన కార్యదర్శిగా చురుకైన పాత్ర పోషించారు.

1974లో యుటిఎఫ్ ఏర్పడినప్పుడు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సంఘం నిర్మాణంలో పోలిశెట్టితో కలిసి ముఖ్య భూమిక పోషించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా రాష్ట్ర కౌన్సిలర్‌గా బాధ్యతలు చేపట్టి అచరకాలంలోనే అగ్రగామి శాఖగా నిలిపారు. క్షేత్రస్థాయిలో పోరాటాల్లో మందు బాగాన నిలబడిన వ్యక్తి శ్రీరామ్మూర్తి. మాండలిక వ్యవస్థ వచ్చిన తర్వాత యలమంచిలి మండల శాఖ నిర్మాణంలో ముఖ్యపాత్ర వహించారు. ఆయన ఎక్కువ కాలం స్వగ్రామమైన నార్నిమెరకలోనే పనిచేశారు. స్వచ్ఛంద విరమణ సమయంలో కలెక్టర్ వారి పేటలో (లక్ష్మీపాలెం) పని చేసేవారు. పొదిల కృష్ణమూర్తి, గొట్టుముక్కల జానకీరామరాజు, ఎస్.వెంకటశెట్టి, పొత్తూరి గోపాల్‌రాజు, పొత్తూరి సూర్యనారాయణ రాజు ఆయన సమకాలికులు.

మెరుగైన సమాజం కోసం సిపిఎంలో చేరిక

1984లో ఉపాధ్యాయ ఉద్యమం కంటే మెరుగైన సమాజ నిర్మాణం కోసం ఏం చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుని కమ్యూనిస్టు పార్టీ నర్సాపురం డివిజన్ బాధ్యతలు చేపట్టారు. ప్రజల మనిషిగా బతికిన ధన్యజీవి శ్రీరామ్మూర్తి.



పార్టీ ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యాన్ని నింపడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన వ్యక్తిత్వం కార్యక్రమాల నిర్వహణలో ఎంతగానో తోడ్పడింది. కార్యక్రమాల నిర్వహణకు ప్రజలు ఆర్థికంగా తోడ్పాటు ఇచ్చేవారు.

తుదిశ్వాస విడిచే వరకూ ప్రజా సమస్యలపై ఆరాటం, పోరాటం..

తుది శ్వాస విడిచే వరకూ శ్రీరామ్మూర్తి ప్రజా సమస్యలను భుజాన వేసుకొని తిరిగారు. ప్రజా శ్రేయస్సు కోసం ఎక్కడ కార్యక్రమాలు జరిగినా అక్కడ వాలిపోయేవారు. నైతిక విలువలకు పెద్దపీట వేసిన ప్రజా బాంధవుడు.

మూర్తి బహుముఖ ప్రజ్ఞాశాలి..

ఆయన బహుముఖ కార్యక్రమాల నిర్వహణలో తల మునకలయ్యేవారు. ఒకపక్క సిపిఎం కార్యక్రమాల్లో పాల్గొంటూ, సాహితీ స్రవంతి, జన విజ్ఞాన వేదిక కార్యక్రమాల్లో కూడా తనదైన శైలితో నిర్వహించేవారు. ఏటా ఉగాదికి సాహితీ స్రవంతి కార్యక్రమాలు నిర్వహించేవారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో విశేష కృషి చేసి విజయానికి బాటలు వేసిన ఆచరణ వాది.

శ్రీరామ్మూర్తి మృదు స్వభావి. ప్రజలందరినీ కలుపుకొని బతికిన అజాతశత్రువు. వయసు మీదపడినా బంధువులు, శ్రేయోభిలాషులను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకునేవారు. మరణానంతరం తన దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనలకు దానమిచ్చిన ఆచరణ వాది. ఆలోచనలే కాదు, ఆచరణ ఆయనకు వెన్నతో పెట్టిన విద్య.

కొత్త ప్రభుత్వం ముందు విద్యారంగ సవాళ్లు

ఇటీవల జరిపిన ఎన్నికలలో నిరుద్యోగులు గత ప్రభుత్వంపై తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, మోగా డిఎస్‌సి ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాసనమండలిలో పి.డి.ఎఫ్, ఇతర ఎమ్మెల్సీలు కూడా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వీటన్నింటి ఫలితంగా నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మొదటి ఫైల్ మీద సంతకం చేశారు. టెట్ నోటిఫికేషన్ ఇచ్చారు. డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చి, పోస్టుల భర్తీ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి. డిఎస్‌సి నోటిఫికేషన్ ప్రతి సంవత్సరం ఇచ్చే విధంగా జాబ్ క్యాలండర్ రూపొందించాలి.



ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడి 2 నెలలు దాటింది. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాలపై శ్వేత పత్రాలు విడుదల చేసిది. విద్యా రంగంపై కూడా శ్వేత పత్రం విడుదల చేసి ఉంటే, ఆ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు గురించి విస్తృతంగా చర్చ జరగటానికి అవకాశం ఉండేది. నూతన విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్...పాదయాత్ర చేసినప్పుడే అనేక అంశాలు ఆయన దృష్టికి వచ్చాయి. వాటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల 5 రోజుల పాటు జరిగిన శాసనసభ, శాసనమండలి సమావేశాలలో చర్చకు వచ్చిన అనేక విద్యా రంగ సమస్యలపై అందరి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుంటామని మంత్రివర్యులు హామీ ఇచ్చారు.

జీవో నెం.117, తరగతుల తరలింపు రద్దు

గత ప్రభుత్వం వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి కొన్ని ప్రయత్నాలు చేసింది. కాని పాఠశాలల నిర్వహణలో విఫలమయ్యారు. జీవో నెం.117 ద్వారా హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపట్టి ఉపాధ్యాయ పోస్టుల సంఖ్యను తగ్గించారు. ఉపాధ్యాయులపై పని భారాన్ని పెంచారు. 'యాప్'ల సంఖ్య పెంచి ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పెట్టలేని పరిస్థితి కల్పించారు. ఆనాటి ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తనిఖీల పేరుతో పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేశారు. అనేక మందిని చిన్న కారణాలతో సస్పెండ్ చేయడం, ఇంక్రిమెంట్లు 'కట్' చేయటం తదితర చర్యలు చేపట్టారు. ఉపాధ్యాయులు, అధికారులు ప్రశాంత వాతావరణంలో పని చేయలేని పరిస్థితిని ఆయన కల్పించారు. దీనితో పాటు ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5 తరగతులను హైస్కూళ్లకు, కిలోమీటర్ లోపు స్కూళ్లను తొలి దశగా తరలించారు. దీనివల్ల ప్రాథమిక పాఠశాలలు నష్టపోయాయి. ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను ఆ విధంగా తరలించడం జాతీయ విద్యా హక్కు చట్టానికి పూర్తిగా విరుద్ధం. ప్రాథమిక పాఠశాల అంటే 1 నుంచి 5 తరగతులు లేక 1 నుంచి 8 తరగతులు అని జాతీయ విద్యా హక్కు చట్టం స్పష్టంగా చెప్పింది. పాఠశాల విద్యకు తీవ్ర నష్టం కలుగచేసిన జీవో నెం.117ను రద్దు చేయటమేకాక, హైస్కూళ్లకు తరలించిన 3,4,5 తరగతుల తరలింపును కూడా రద్దు చేయాలి.

ఇప్పుడు నూతన ప్రభుత్వం 'పని సర్దుబాటు' (వర్క్ అడ్జస్ట్‌మెంట్) ప్రక్రియను ప్రారంభించింది. ఉపాధ్యాయుల కొరత ఎదుర్కుంటున్న పాఠశాలల కొరత తీర్చటానికి 'పని సర్దుబాటు'కు పూనుకున్నది. కాని సర్దుబాటు ప్రక్రియ జీవో నెం.117 అనుగుణంగా జరుగుతున్నది. జీవో నెం.117 రద్దు చేసి, నూతన నిబంధనలు రూపొందించాలి. వాటికి అనుగుణంగా మాత్రమే 'పని సర్దుబాటు' ప్రక్రియ జరగాలి.

ప్రాథమిక పాఠశాలల్లో మార్పులు

రాష్ట్రంలో సుమారుగా 75 లక్షల మంది పాఠశాల విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో 50 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉండగా, 50 శాతం ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రమక్రమంగా పిల్లలు తగ్గిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం కలిగించవలసిన అవసరమున్నది. ముఖ్యంగా రాష్ట్రంలో 34 వేల ప్రాథమిక పాఠశాలలు ఉండగా, వీటిలో దాదాపు 20 వేల పాఠశాలల్లో పిల్లల సంఖ్య 30 కంటే తక్కువగా ఉన్నది. 2 గదుల్లో ఇద్దరు ఉపాధ్యాయులు 5 తరగతులు నిర్వహిస్తున్నారు. ఇవి తల్లిదండ్రుల విశ్వాసం పొందలేకపోతున్నాయి. ప్రతి గ్రామంలో ఒక మంచి ప్రాథమిక పాఠశాల 5 గదులు, ఐదుగురు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు, ఇతర సౌకర్యాలతో రూపుదిద్దుకోవలసిన అవసరమున్నది. గత తెలుగుదేశం పార్టీ పాలనా కాలంలో ఆదర్శ ప్రాథమిక పాఠశాలల పేరుతో ఒక ప్రయత్నం జరిగింది. ప్రాథమిక పాఠశాలలను పటిష్టపరచటానికి ఒక స్పష్టమైన, నిర్దిష్టమైన ఆలోచనలతో ప్రణాళికను రూపొందించవలసిన అవసరమున్నది.

సిలబస్, మీడియం మార్పులు

గత ప్రభుత్వం సిలబస్, మీడియంలకు సంబంధించి ఎవరితో సంప్రదించకుండా ఏకపక్షంగా మార్పులు చేసింది. తెలుగు మీడియం మొత్తం రద్దు చేసి ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టింది. కనీసం సమాంతర మీడియంకు కూడా అవకాశం ఇవ్వలేదు. ప్రశ్నించిన వారిపై పేదల వ్యతిరేకులని ఎదురు దాడి చేసింది. హైస్కూళ్లలో సమాంతర మీడియం ప్రవేశ పెట్టవలసి ఉంది. అదేవిధంగా రాష్ట్ర సిలబస్‌ను రద్దు చేసి మొత్తం సి.బి.ఎస్.ఈ బోర్డుకు అనుబంధం చేశారు. దీనితో పదవ తరగతి విద్యార్థులకు రెండు రకాల పరీక్షలు అనగా 1000 పాఠశాలల విద్యార్థులకు సి.బి.ఎస్.ఈ బోర్డు, మిగిలిన పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర పరీక్షల బోర్డు నిర్వహిస్తుంది. దీనిపై ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించాలి. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐ.బి సిలబస్, టోఫెల్ విధానం, బైజూస్ విధానం పూర్తిగా రద్దు చేయాలి.

ఉపాధ్యాయ పోస్టుల భర్తీ – డిఎస్‌సి

వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఒక డిఎస్‌సి కూడా నిర్వహించలేదు. శాసనమండలిలో చర్చ సందర్భంగా ఆనాటి విద్యామంత్రి బొత్స సత్యనారాయణ కేవలం 117 పోస్టులే ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఇటీవల జరిపిన ఎన్నికలలో నిరుద్యోగులు గత ప్రభుత్వంపై తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, మోగా డిఎస్‌సి ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాసనమండలిలో పి.డి.ఎఫ్, ఇతర ఎమ్మెల్సీలు కూడా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వీటన్నింటి ఫలితంగా నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మొదటి ఫైల్ మీద సంతకం చేశారు. టెట్ నోటిఫికేషన్ ఇచ్చారు. డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చి, పోస్టుల భర్తీ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి. డిఎస్‌సి నోటిఫికేషన్ ప్రతి సంవత్సరం ఇచ్చే విధంగా జాబ్ క్యాలండర్ రూపొందించాలి.

రెసిడెన్షియల్ పాఠశాలలు

రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలు, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూళ్లతో పాటు 352 కస్తూరి బా బాలికల విద్యాలయాలు, 150 ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూళ్లు గ్రామీణ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, కస్తూరి బా విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు విద్యాశాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్నాయి. ఈ స్కూళ్లను పటిష్ట పరచవలసిన అవసరమున్నది. ముఖ్యంగా కస్తూరి బా విద్యాలయాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది మొత్తం కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగుతున్నారు. ఈ పోస్టులను మినిమం టైంస్కేల్ లోకి లేదా రెగ్యులరైజేషన్ లోకి మార్చవలసిన అవసరమున్నది. ఇతర గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులరైజేషన్ చేయాలి. పార్ట్–టైమ్, గెస్ట్ ఫ్యాకల్టీ ఉపాధ్యాయులకు కూడా ఉద్యోగ భద్రత, వేతనాల పెంపుదలకు సంబంధించి న్యాయం జరగాలి. గురుకులాల ఉపాధ్యాయులకు కూడా 010 సౌకర్యం కల్పించి, ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలి. మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయులకు కారుణ్య నియామకాలు, ప్రమోషన్లకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలి. గురుకుల పాఠశాలల ద్వారా విద్యార్థులకు ఐ.ఐ.టి, నీట్, క్లాట్ వంటి జాతీయ స్థాయి పరీక్షలకు శిక్షణ ఇచ్చే విధంగా ప్రణాళికను రూపొందించాలి.

హైస్కూళ్లలో ప్లస్ 2 తరగతులు

గత ప్రభుత్వం 292 హైస్కూళ్లలో ఎటువంటి సంసిద్ధత లేకుండా ప్లస్ 2 తరగతులు ప్రారంభించింది. సరైన సౌకర్యాలు లేకుండా ప్రారంభించటంతో దాదాపు అన్నిచోట్ల విద్యార్థుల చేరిక చాలా తక్కువగా ఉన్నది. ప్లస్ 2 తరగతులు విజయవంతం కావాలంటే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, భోజనంతో పాటు అధ్యాపకులను ప్రయోషన్లు ఇచ్చి నియమించాలి. ప్లస్ 2 కోసం తరగతి గదుల నిర్మాణం ప్రత్యేకంగా జరగాలి. హైస్కూళ్లలో ప్లస్ 2 ప్రవేశ పెట్టిన చోట్ల గ్రామాలలో విస్తృతంగా ప్రచారం జరగాలి. ముఖ్యంగా బాలికలను పెద్ద సంఖ్యలో చేర్చటానికి ప్రయత్నం జరగాలి.

అధ్యాపకుల రెగ్యులరైజేషన్

రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయటానికి గత ప్రభుత్వం చట్టం చేసింది. దీనికి అనుగుణంగా జీవో నెం.114 విడుదల చేశారు. రాష్ట్రంలో 10,117 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్‌కు అర్హత కలవారిగా గుర్తించాలి. కానీ ఆచరణలో సుమారు 3 వేల మంది మాత్రమే రెగ్యులరైజ్ అయ్యారు. వివిధ కారణాలతో విద్యాశాఖలో రెగ్యులరైజేషన్ ప్రక్రియ ముందుకి కొనసాగలేదు. రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 3,600 మంది, డిగ్రీ కళాశాలల్లో 700 మంది, పాలిటెక్నిక్ కళాశాలల్లో 400 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజేషన్ చేయటానికి నూతన ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసి ఉన్నది.

రాష్ట్ర విశ్వవిద్యాలయాలు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 24కిపైగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు పనిచేస్తున్నాయి. గత 15 ఏళ్లుగా విశ్వవిద్యాలయాలలో అధ్యాపక పోస్టులు భర్తీ కాకపోవటంతో విద్యా ప్రమాణాలు క్షీణించాయి. ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, డీమ్డ్ యూనివర్శిటీల సంఖ్య పెరిగిపోతున్నది. విశ్వ విద్యాలయాలలో సుమారు 5 వేలకు పైగా అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2018లో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా పరీక్ష నిర్వహించింది. ప్రభుత్వం మారటంతో ప్రక్రియ కొనసాగలేదు. నూతన ప్రభుత్వం న్యాయ వివాదాలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టి పోస్టులు భర్తీ చేయాలి. 2019–2024 మధ్య నియమితులైన వైస్ ఛాన్సలర్లు విశ్వవిద్యాలయాల అభివృద్ధి కంటే, రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చారు. నూతన ప్రభుత్వం విద్యావేత్తలను, వివాద రహితులను గుర్తించి వైస్ ఛాన్సలర్లుగా నియమించాలి. యూనివర్శిటీల ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్లలో కూడా విద్యావేత్తలతో పాటు సమాజంలో సంక్షేమం కోసం కృషి చేస్తున్న వారిని గుర్తించి నియమించాలి.

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ 2019–24 మధ్య అనేక నిర్ణయాలు ఏకపక్షంగా చేశారు. డిగ్రీ అడ్మిషన్లకు ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టి, విద్యార్థులను క్షోభకు గురిచేశారు. డిగ్రీ విద్యార్థులకు ప్రవేశ పెట్టిన 'ఇంటర్న్ షిప్' సక్రమంగా అమలు జరగలేదు. డిగ్రీలో ప్రవేశ పెట్టిన మేజర్, మైనర్ సబ్జెక్టు విధానం వల్ల కొన్ని సబ్జెక్టులు నష్టపోతున్నారు. ఈ అంశాలపై నూతన విద్యామంత్రి అందరితో చర్చించి నిర్ణయాలు చేయాలి. ఎయిడెడ్ విద్యా సంస్థలకు సంబంధించి ప్రభుత్వ విధానం స్పష్టంగా ఉండేలా నిర్ణయాలు చేయాలి.

సాంకేతిక విద్యాసంస్థలు

రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 300 ఇంజనీరింగ్ విద్యా సంస్థలు సాంకేతిక విద్యా రంగంలో పని చేస్తున్నాయి. వీటిలో 280కి పైగా ప్రైవేట్ రంగంలోనే ఉన్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యం లో ఉన్న యూనివర్శిటీలలో గల ఇంజనీరింగ్ కళాశాలలను ఆధునీకరించవలసిన అవసరమున్నది. ఆ కళాశాలల్లో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీలను ఐ.ఐ.టీల స్థాయిలో అభివృద్ధి చేయవలసిన అవసరమున్నది. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి పెంచటానికి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో శాశ్వత ప్రాతిపదికపై స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను అభివృద్ధి చేయాలి.

– కెఎస్.లక్ష్మణరావు,
పిడిఎఫ్ ఎంఎల్‌సి

నష్టాల్లో కొబ్బరి రైతులు

(3వ పేజీ నుంచి)

ఎగుమతి అవుతున్నాయి. వేసవికాలంలో కొబ్బరి బోండాలకు డిమాండ్ ఉంటుంది. పండుగల సమయంలో కొబ్బరికాయల వినియోగం అధికంగా ఉంటుంది. ప్రస్తుతం ఎండు కొబ్బరికి కూడా మార్కెట్‌లో డిమాండ్ ఉంది. మార్కెట్‌లో ధర ఎగుడు దిగుడులు సందర్భంగా అవసరమైతే నిల్వ చేసుకుని ధర పెరిగిన తర్వాత అమ్ముకునే అవకాశం రైతుకు లేదు. అందుకు తగిన గిడ్డంగులు గానీ, కోల్డ్ స్టోరేజ్‌లు గానీ అందుబాటులో లేవు. అనేక ఉత్పత్తుల్లో కొబ్బరి పంటను వినియోగిస్తున్నారు. కొబ్బరి పంట ప్రాంతాల్లో కొన్నిచోట్ల కొబ్బరి పీచు పరిశ్రమలు ఏర్పాటు చేశారు. కొబ్బరి ద్వారా తయారయ్యే మిగిలిన వివిధ ఉత్పత్తులకు సంబంధించిన తగిన పరిశ్రమలు లేవు. కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ పథకాన్ని ప్రవేశపెట్టినా కొబ్బరి ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు తగిన చర్యలు ఎక్కడా చేపట్టలేదు. కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ఆదాయం, యువతకు ఉపాధి దొరికే అవకాశం ఉంటుంది. ఆ విధంగా ప్రభుత్వాలు ఆలోచనలు చేయడం లేదు. కొబ్బరి వలుపు, దింపుడు కార్మికులు వేల సంఖ్యలో ఉపాధి పొందుతున్నారు. కొబ్బరి రైతు నష్టాల ప్రభావం వీరి కనీస వేతనాలపై ఉంటుంది. కొబ్బరి రైతు పెట్టిన పెట్టుబడికి కనీసం మార్కెట్‌లో ఒక్కో కాయకు రూ.15 లు ధర ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అయితే మార్కెట్‌లో వ్యాపారులు ఆ ధర ఇవ్వడం లేదు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. మన రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.3 వేల కోట్లు ధరల స్థిరీకరణ నిధి పథకానికి కేటాయిస్తుంది. రాష్ట్ర బడ్జెట్ ప్రసంగాల్లో చాలా గొప్పగా చెబుతున్నారు. విత్తనం నుండి విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని ప్రచారం ఊదరగొడుతున్నారు. ఆచరణలో అమలు లేదు. నాఫెడ్, ఆయిల్ ఫెడ్ రంగంలోకి దిగి రైతుల నుండి కొబ్బరికాయలు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నా పట్టించుకునే పరిస్థితి కనబడడం లేదు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల సందర్భంగా రాష్ట్ర ఎంపీలు కొబ్బరి రైతుల గోడు వినిపించి కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేసే విధంగా ఎక్కడా కానరావడం లేదు. 2020– 21 సంవత్సరాన్ని మాత్రం కొబ్బరి సంవత్సరంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కొబ్బరి రైతుల సమస్యల పరిష్కారానికి మాత్రం చర్యలు లేవు. ఉద్యాన శాఖ ద్వారా వీరికి సబ్సిడీ పథకాలు అమలు కావడం లేదు.

ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నాఫెడ్, ఆయిల్ ఫెడ్ ద్వారా కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేసి ఒక్కో కొబ్బరికాయకు కనీస ధర రూ.15లు ఇవ్వాలి. కొబ్బరి అధికంగా పండించే ప్రాంతాల్లో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి రైతులు కొబ్బరి పంట అమ్ముకుని కనీస ధరలు పొందే విధంగా తగు చర్యలు చేపట్టాలి. రాష్ట్రంలో ఉన్న కొబ్బరి రైతులు ఐక్యంగా పోరాడితే గానీ ప్రభుత్వాలు స్పందించే పరిస్థితి లేదు. సమస్యల పరిష్కారానికి కొబ్బరి రైతులందరూ సంఘటితం కావడమే ఇందుకు పరిష్కారం.

మాస్టారు ప్రభావంతోనే ఉద్యమాల వైపు ..


యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి

ప్రజాశక్తి - భీమవరం

తన చివరి శ్వాస విడిచేంతవరకు ఉద్యమమే ఊపిరిగా జీవించిన వ్యక్తి వలవల శ్రీరామ్మూర్తి (మాస్టారు) అని, ఆయన అకాలమరణం ప్రజా ఉద్యమానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు అని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి అన్నారు. ఉపాధ్యాయునిగా శిక్షణ పొంది, ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి 25 ఏళ్ల పాటు ఉపాధ్యాయునిగా శ్రీరామ్మూర్తి పనిచేశారని చెప్పారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఒకపక్క విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తే, మరోపక్క ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయ నాయకుడిగా అలుపెరగని పోరాటం చేశారని గుర్తుచేశారు. ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటి ఆశయాలకు అనుగుణంగా అప్పటి పూర్వపు సంఘం ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఫెడరేషన్‌లో పనిచేశారన్నారు. చెన్నుపాటి వారసత్వాన్ని కొనసాగింపుగా చారిత్రక అవసరం కోసం 1974 ఆగస్టు 10వ తేదీన ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులుగా వివిధ బాధ్యతలు నిర్వర్తించి, ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణకు, ఉపాధ్యాయుల హక్కులు కాపాడే ఉద్యమాలలో ముందు వరుసలో ఉండేవారని చెప్పారు. సమ సమాజ స్థాపన అనే విశాల ధృక్పథంతో ఆర్థికంగా వెసులుబాటు ఉన్న ఉపాధ్యాయ వృత్తిని తృణప్రాయంగా, స్వచ్ఛందంగా వదిలి ప్రజా ఉద్యమాల వైపు అడుగులు వేశారని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా ఉద్యోగవిరమణ చేసి ప్రజా ఉద్యమంలోకి వెళ్లినప్పటికీ ఉపాధ్యాయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. శ్రీరామ్మూర్తి తుది శ్వాస విడిచేంత వరకు యుటిఎఫ్ సభ్యునిగా కొనసాగారాని పేర్కొన్నారు. వివిధ సందర్భాల్లో జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎన్నికల నిధి ఇవ్వడమే కాకుండా నేరుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని పిడిఎఫ్ ఎంఎల్‌సిల విజయానికి తోడ్పాటును అందించారని గుర్తు చేశారు. పాలకొల్లు ప్రాంతంలో యుటిఎఫ్ క్యాడర్‌కి ఉత్తేజాన్ని కలిగిస్తూ మార్గ నిర్దేశకులుగా నిలిచేవారని చెప్పారు. ఇక్కడే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్రాంతంలో ఎంఎల్‌సి ఎన్నికలు జరిగినా తూచా తప్పకుండా ఎన్నికల నిధిని అందజేసేవారని తెలిపారు. చెన్నుపాటికి నిజమైన వారసుడుగా తన జీవితకాలం జీవించారన్నారు. ప్రజా ఉద్యమంలో కూడా శ్రీరామ్మూర్తి మాస్టారు తనదైన ముద్ర వేసుకున్నారని తెలిపారు. వామపక్ష ఉద్యమంలో పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల అడుగుజాడల్లో దోపిడీ లేని సమాజం కోసం విశేష కృషి చేశారని చెప్పారు.

శ్రీరామ్మూర్తి ప్రభావంతోనే ఉద్యమల వైపు మళ్లా : గోపిమూర్తి

శ్రీరామ్మూర్తి మాస్టర్ ది మాది ఒకే గ్రామం. ఉద్యమాన్ని విస్తరించే క్రమంలో తరచూ ఆయన మా ఇంటికి వచ్చేవారు. మా నాన్నకు ఉద్యమాల విషయాలను వివరిస్తూ ఉండేవారు. అప్పటికి నేను 5వ తరగతి చదువుతున్నాను. ఆ సమయంలో నాన్న పక్కనే కూర్చుని శ్రీరామ్మూర్తి చెప్పే ఉద్యమ విషయాలను వినేవాడిని. ఆయన చెప్పిన విషయాలకు ఆకర్షితులయ్యేవాడిని. ఆ ప్రభావంతో నేను ఉద్యమాల వైపు మళ్లడానికి కారణం అయ్యింది. ఇటు ఉపాధ్యాయ ఉద్యమాలను, అటు ప్రజా ఉద్యమంలోనూ పనిచేస్తూ స్వేచ్ఛ, సమానత్వం, దోపిడీ లేని సమాజం, సమ సమాజ స్థాపనకు తాను నమ్మిన సిద్ధాంతాన్ని కడవరకు కొనసాగించిన శ్రీరామ్మూర్తి మాస్టారు అమరుడు.



వలవల వీరుడు "శ్రీరామమూర్తి గారికి" జోహార్లు...

అల్ప సంఖ్య వర్గాలకోసం ఉపాధ్యాయ వృత్తిని విడిచిపెట్టి, చివరకు మెడిసిన్ విద్యార్థుల పరిశోధనల కోసం తన పార్థివ దేహాన్ని కూడా త్యాగంచేసి, ఎందరో పేద విద్యార్థులను ఆర్థికంగా ఆదుకొని ఉత్తమ జీవితాన్ని ఇచ్చిన త్యాగమూర్తి. మా కుటుంబాల ఉన్నతికి అహర్నిశలు కృషి చేసిన సీనియర్ CPM నేత కామ్రేడ్ "వలవల శ్రీరామమూర్తి" గార్కి విప్లవ జోహార్లు...

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి గారు

వలవల రామకృష్ణారావు & సన్స్ Retd టీచర్ - నార్ని మెరక	వలవల పెద సత్యనారాయణ Retd సూపర్‌వైజర్ DCCB - నార్ని మెరక	వలవల సూర్యనారాయణ దొడ్డిపట్ల
మేడిచర్ల వెంకటరామారావు & సన్స్ టీచర్ - రామరాజులంక	యేలూరి పేర్రాజు - Y.V. చల్లారావు చినమామిడిపల్లి - నరసాపురం	మద్దాల కృష్ణమూర్తి (పెదకాపు) బాడిలంక - కోనసీమ జిల్లా
నక్కా రవికిరణ్ తేజ ఫైనాన్స్ - పాలకొల్లు	నక్కా నాగవెంకట చంద్రశేఖర్ నక్కాపాలెం	వలవల బాలాజీ కె. కుముదవల్లి - ఇరగవరం మండలం
కీ॥శే॥ ఏడిద కృష్ణమూర్తి & సన్స్ నార్ని మెరక	వలవల వీరవెంకట సుబ్బారావు టీచర్ - నార్ని మెరక వలవల సత్యనారాయణమూర్తి అడ్వకేట్ - నార్ని మెరక	సి.హెచ్. పెద్దిరాజు S.A(Hindi) TNS ZPHS - యలమంచిలి
అప్పన సత్యనారాయణ & బ్రదర్స్ నార్ని మెరక	వల్లభు రాంబాబు పంచాయితీ కార్యదర్శి - జిన్నూరు	అడబాల వెంకటేశ్వరరావు టీచర్ - యలమంచిలి
యినుకొండ పాండురంగ Retd టీచర్ - పాలకొల్లు	యర్రంశెట్టి వెంకటరత్నం - పాలకొల్లు శ్రీకృష్ణ దేవరాయ సేవా సమితి	జోగి శ్రీనివాస్ స్వర్ణ ఫైనాన్స్ - భగ్గేశ్వరం



ఎర్రజెండా ముద్దుబిడ్డకు విప్లవ జోహార్లు...

తమ కోసం, తమ కుటుంబాల కోసం అనేక మంది జీవిస్తారు...
కాని ప్రజల కోసం జీవించేవారు మరణించినా, ప్రజల హృదయాలలో చిరస్థాయిగా జీవించే ఉంటారు.
అలాంటి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని చివరి శ్వాస వరకు ఆదర్శ కమ్యూనిస్టు నాయకునిగా, జీవించిన సి.పి.యం.
జిల్లా సీనియర్ నాయకులు, రైతు, ఉపాధ్యాయ ఉద్యమనేత నిస్వార్థ ప్రజాసేవకులు ధన్యజీవి
కామ్రేడ్ "వలవల శ్రీరామమూర్తి "గార్కి విప్లవ జోహార్లు తెలియజేస్తున్నాం...

కామ్రేడ్ వలవల శ్రీరామమూర్తి

జననం : 03-06-1935 మరణం: 17-08-2024

బొర్రా గోపిమూర్తి రాష్ట్ర కోశాధికారి	పి.ఎస్. విజయరామరాజు అధ్యక్షులు	ఎ.కె.వి.రామభద్రం ప్రధాన కార్యదర్శి	దండు పద్మావతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
ఎమ్. మార్కండేయులు గౌరవాధ్యక్షులు	కె. రాజశేఖర్ సహాధ్యక్షులు	కె. శ్రీదేవి సహాధ్యక్షురాలు	సి.హెచ్. పట్టాభిరామయ్య కోశాధికారి

కార్యదర్శులు:- పి. శివప్రసాద్ | ఎస్. రత్నరాజు | టి.జె. జయకుమార్ | జి. లక్ష్మీనారాయణ

పి. క్రాంతికుమార్ | కె.ఎస్.సి.హెచ్. సాయిరామ్ | పి. కృష్ణకుమారి | సి.హెచ్. నాగశిరోమణి | డి. ఏసుబాబు | కె. శ్రీరామకృష్ణ ప్రసాద్ | ఎమ్. శ్రీనిబాబు | జి. రామకృష్ణంరాజు | సి.హెచ్. కుమారబాబ్జి

రాష్ట్ర కౌన్సిలర్స్: జి.వి.వి. రామానుజరావు * కె. వెంకటేశ్వరరావు * ఎమ్.వి. రాజశేఖర్ * పి. శ్రీనివాసరావు * బి.జె.వి.డి. రాజ్యలక్ష్మి

జిల్లా ఆడిట్‌కమిటి కె.వి. సత్యనారాయణమూర్తి కన్వీనర్ * పి. శ్రీనివాస్ * టి.వి. రామ్మోహనరావు * జి.ఎస్.ఎస్.ఆర్. స్వామి * ఎమ్.వి. రాజేశ్వరరావు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్–ప॥గో॥జిల్లా